# క్రైస్తవులకు అల్లాహ్ వైపు ఆహ్వానం

﴿ دعوة المسيحيين إلى الله ﴾

[ తెలుగు – Telugu – تلغو ]

బహదూర్

**రివ్యూ** : ముహమ్మద్ కరీముల్లాహ్

2011 - 1432

IslamHouse.com

# ﴿ دعوة المسيحيين إلى الله ﴾

« باللغة تلغو »

بهدور

مراجعة: محمد كريم الله

2011 - 1432

IslamHouse.com

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్

# ముందుమాట

విశ్వ ప్రభువగు అల్లాహ్ తన ధర్మ స్థాపనకై తన దాసుల (ప్రవక్తల)ను ఉ ద్భవింపజేసెను. వీరిలో నుండి ఏసు ఒకరు. నేటి సమాజంలో ప్రఖ్యాతిగాంచిన క్రీస్తు సమాజంగా పేరుపొందిన క్రైస్తవులు మరియు ఒకే దైవమైన అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించే ముస్లింల యొక్క ధర్మశాస్త్రాలు ఒక్కటేనని చాలామంది అభిప్రాయపడుచున్నారు. వాస్తవంగాచూస్తే భూమ్యాకాశమంత తేడాలున్నాయి.

ప్రస్తుత క్రైస్తవులు త్రియేక దేవుడని (త్రిత్వం) తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ అని కొంతమంది యెహోవా దేవుడు, తన జ్యేష్ట కుమారుడు యేసును విశ్వసిస్తూ సిలువ మరణం పై విశ్వసించువారు మాత్రమే మోక్షం పొందుతారని మరొకరు ప్రాపంచిక, ఆరోగ్య, ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు విశ్వసించామని ఇలా రకరకాల విశ్వాసాలు కలిగి, పూర్వ గ్రంథాలలో తెలిపిన విషయాలు ప్రస్తుత బైబిల్‌లో నెరవేరిందని ఈ ధర్మశాస్త్రమే అంతిమ ధర్మ శాస్త్రమని మరికొంతమంది భ్రమ పడుచున్నారు.

కాని వాస్తవానికి ఇస్లాం ధర్మమునకు పైన తెలిపిన వాటికి చాలా తేడాలున్నాయి. ఇస్లాం ఏక దైవారాధనను మాత్రమే బోధిస్తుంది. ఏసు ఒక ప్రవక్త మాత్రమేనని, ఆయన (యేసు) తరువాత నెరవేరవలసిన అనేక సంగతులు పరిపూర్ణం చేయుటకై అహ్మద్ అనే ప్రవక్త వస్తారని, ఆ ప్రవక్తవల్లనే ఇస్లాం ధర్మం పరిపూర్ణంగావించబడుతుందని (నెరవేరుతుందని) నొక్కి చెప్పారు ఈసా (ఏసు) వారు. ఈ విషయాలే ఖుర్ఆన్ మరియు హదీసుల వెలుగులో సత్యాన్వేషకుల ముందు పెట్టుటకు మేము సంకల్పించు కున్నాము.

అల్లాహ్ సుబ్‌హన హుతాల మా సంకల్పాన్ని స్వీకరించి, చదువరులకు హృదయకవాటాలను తెరచి సత్య ధర్మ (ఇస్లాం)ను అనుసరించే సౌభాగ్యాన్ని ప్రసాదించుగాక. ఆమీన్

**బహదుర్**

డో.నెం. 28-29-1,
ముస్లిమ్స్ కణితి RH కోలనీ,
వడ్లపూడి, విశాఖపట్నం-46.

✆ 9848067793
9951452322

డో.నెం. 24-63-2C
అబూసరంగ్ మంజిల్ (కోట వీధి),
విశాఖపట్నం-01.

**బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్**

అల్‌హమ్‌దులిల్లాహి వస్సలాతు వస్సలాము అలారసూలిహిల్ కరీమ్ అమ్మాబాద్.

ఈసా (ఏసు)ను గూర్చి ఖుర్‌ఆన్‌లో ఎంతో క్లుప్తంగా తెలియ జేయడం జరిగింది. వ్యాఖ్యానాలతో కూడిన విషయాలను పాఠకమహాశయులకు, సత్యాన్వేషకులకు తెలియజేయాలన్న ఉద్దేశ్యంతో ఖుర్‌ఆన్ మరియు హదీసులలోని విషయాలను మీ ముందు ఉంచడం జరిగింది. ఈసా (ఏసు) ఎవరు? ఆయన తల్లి వృత్తాంతం ఏమిటి? మరియు ఆయన ప్రజలకు ఏమి ఉపదేశించారు. అనే విషయాలను ఇందులో పొందుపర్చడం జరిగింది.

*ఇమ్రాను భార్య ఇలా వేడుకున్నది. "ఓ నా ప్రభూ! నా గర్భంలో ఉన్న దానిని (శిశువును) నీ సేవ కోసం అంకితం చేయాలని మొక్కు కున్నాను. నీవు నా తరుపున దీనిని స్వీకరించు. నిస్సందేహంగా నీవు సర్వం వినేవాడవు, సర్వం తెలిసినవాడవు." తరువాత ఆమె ప్రసవించినపుడు, 'ప్రభూ! నాకు ఆడపిల్ల కలిగినదే!" అని విన్న వించుకుంది. ఆమె కన్న సంతానం ఏదో అల్లాహ్‌కు బాగా తెలుసు. మగ పిల్లవాడు ఆడపిల్ల వంటివాడు కాడు. "నేను ఈ పాపకు మర్యమ్ అని పేరు పెట్టాను. నేను ఈమెనూ, ఈమె సంతానాన్ని శాపగ్రస్తుడైన షైతాన్ బారి నుండి రక్షణ పొందటానికి నీకు అప్పగిస్తున్నాను" అని అన్నది. అంతే! ఆమె ప్రభువు ఆ పసిపాపను ఉత్తమ రీతిలో స్వీకరించి, అత్యుత్తమ రీతిలో ఆమెను పోషించాడు. ఆమె బాగోగులు చూసే బాధ్యతను జకరియ్యాకు అప్పగించాడు. జకరియ్యా ఆమె కుటీరానికి వెళ్ళినప్పుడల్లా, ఆమె వద్ద ఆహార పదార్థాలు కనిపించేవి. "మర్యమ్! ఇవి నీ వద్దకు ఎక్కడి నుంచి వచ్చాయి? అని ఆయన అడిగితే, "అల్లాహ్ వద్ద నుంచి" అని ఆమె చెప్పేది. నిశ్చయంగా అల్లాహ్ తాను కోరిన వారికి లెక్కలేనంతగా ఉపాధిని ప్రసాదిస్తాడు.* **(ఖుర్‌ఆన్ 3వ సూర అలి ఇమ్రాన్ 35-37 వాక్యములు)**

**వ్యాఖ్యానం:** ఇమ్రాన్ భార్య అంటే మర్యమ్ తల్లి ఈమే పేరు ఇబ్నెకసీర్‌లో హన్నాగా చెప్పబడింది (హన్నా బిన్ ఫాఖూజ్‌ద్) ఈమెకు పిల్లలు లేక చాలా బాధపడేది తరచూ ఆమే అల్లాహ్‌కు దు"ఆ" చేసేది కొంతకాలానికి అల్లాహ్ దయవలన గర్భం దాల్చింది అప్పుడు హన్నా తనకు పుట్టిన బిడ్డను అల్లాహ్ మార్గంలో సేవ చేయుటకై బైతుల్ ముఖద్దస్ (జెరుషెలేమ్) లో విడిచి పెడతానని మ్రొక్కుకున్నది తీరా ఆమెకు ఆడ శిశువు జన్మించుట చూసి ఓ అల్లాహ్ నాకు ఆడపిల్ల పుట్టింది ఆడపిల్ల మగపిల్లవాడిలా కాదే అని వాపోయింది. అల్లాహ్‌కు ఎవరికి ఎప్పుడు ఏమిటి ఇవ్వాలన్నది బాగా తెలుసు. సమస్తము ఆయన ఆధీనములోనే ఉంటాయి. హన్నా తనకు పుట్టిన బిడ్డకు మర్యమ్ అని పేరు పెట్టింది. మర్యమ్ అంటే భక్తురాలు మరియు దేవుని సేవకురాలు అని అర్ధం వస్తుంది. హన్నా (మర్యమ్ తల్లి) అల్లాహ్‌తో ఓ అల్లాహ్ మర్యమ్‌ను ఆమె సంతానాన్ని షైతాన్ బారి నుండి నీవు రక్షణ కల్పించు అని వేడుకుంది. ఆమె దు'ఆ'ను అల్లాహ్ స్వీకరించి వీరిద్దరిని, మర్యమ్‌ను మరియు ఆమె కుమారుడు ఏసును రక్షించెనని ఈ క్రింది హదీసు ద్వారా తెలుస్తుంది.

అబుహురైరా (రజి) ఉల్లేఖనం ప్రకారం మహాప్రవక్త ముహమ్మద్ (స) ఈ విధంగా తెలిపిరి. ప్రతీ మానవుడు జన్మించి నప్పుడు షైతాన్ వారిని ముట్టుకుంటాడు. అందువల్ల పిల్లవాడు అరుస్తాడు. కానీ మర్యమ్ (అలై) ను మరియు మర్యమ్ కుమారుడైన (ఏసు) ఈసాను తప్ప.

**(బుఖారి 6 హదీస్ 3431 పేజి 708)**

మర్యమ్ (అలై)ను ఆమె పినతండ్రి అయిన జకరియ్యా(అలై) కు మర్యమ్ భౌతిక బాధ్యతను అప్పగించడం జరిగింది. జకరియ్యా(అలై) వారు ఆకాలం నాటి ప్రవక్తలలో ఒకరు. జకరియ్యా (అలై) వారు మర్యమ్ (అలై) వారిని ఎంతో ఉత్తమమైన రీతిలో పెంచారు. ఆయన పోషణలో ఉన్న సమయంలో జకరియ్యా (అలై) వారు మర్యమ్ (అలై) వారిని కలవటానికి ఆమె ఉండే కుటీరానికి వచ్చినప్పుడు ఓ అద్భుతం చూసారు. అది ఏమిటంటే ఆ సీజన్‌లో దొరకని ఫలాలు మర్యమ్ (అలై) వారి వద్ద

ఉండేవి ఇవి జకరియ్యా (అలై) వారుగాని లేదా ఆయన నియమించిన సేవకుడుగాని ఆమెకు ఇచ్చినవి కావు. ఇదే విషయాన్ని మర్యమ్ (అలై) వారిని జకరియ్యా (అలై) వారు అమ్మా ఈ పళ్ళు నీకు ఎవరిచ్చారు అని ఆశ్చర్యముతో అడిగారు. ఇవి నాకు అల్లాహ్ ఇచ్చాడు అని మర్యమ్ (అలై) వారు చెప్పారు. ఇది మర్యమ్ (అలై) విషయంలో జరిగిన మహిమగా చెప్పవచ్చు. ఈ హదీస్ ద్వారా కూడా సర్వోన్నత స్త్రీలలో మర్యమ్ (అలై) గారు ఒకరని రూఢీ అగుచున్నది.

అలీ (రజి) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ (స) వారు ఈ విధంగా తెలిపిరి. ఇమ్రాన్ కుమార్తె మర్యమ్ (వారి కాలంలో) అందరి కన్నా ఉత్తమురాలు. నా అనుచర సమాజ స్త్రీలలో ఖతీజా(ర) ఉత్తమురాలు. **(బుఖారి 4: హదీస్ 3432 పేజి 709)**

***(ఓ ముహమ్మద్ (స) ఈ గ్రంథంలో మర్యమ్ విషయాన్ని కూడా ప్రస్తావించు. అప్పుడామె తన వాళ్ళ నుంచి వేరై, తూర్పు వైపుకు వచ్చింది. ఆ తరువాత వారికి చాటుగా తెర వేసుకుంది. అప్పుడు మేము ఆమె వద్దకు మా ఆత్మ (జిబ్రయీలు (గాబ్రియేలు) అలైహిస్సలాం) ను పంపాము. అతడు ఆమె ఎదుట సంపూర్ణ మానవాకారములో వచ్చాడు. "నేను నీ బారి నుంచి కరుణామయుని (అల్లాహ్) శరణువేడుతున్నాను. నువ్వు ఏమాత్రం దైవభీతి గలవాడవైనా (ఇక్కణ్ణుంచి వెళ్ళిపో)" అని ఆమె చెప్పింది. "నేను నీ ప్రభువు (అల్లాహ్) తరుపున పంపబడిన దూతను. నీకు ఒక పవిత్రుడైన పిల్లవాణ్ణి ఇవ్వటానికి వచ్చాను". అని అతనన్నాడు. "నాకు పిల్లవాడు కలగటమేమిటి? నన్ను ఏ మగాడూ కనీసం తాకనైనా లేదే! నేను చెడు నడవడిక గల దాన్ని కూడా కానే!!" అని ఆమె అన్నది.***

***"జరిగేది మాత్రం ఇదే. అది నాకు చాలా సులువు. మేము అతన్ని జనుల కోసం ఓ సూచనగా, మా ప్రత్యేక కృపగా చేయదలిచాము. ఇదొక నిర్ధారిత విషయం అని నీ ప్రభువు సెలవిచ్చాడు" అని అతను వివరించాడు.***

*అంతే, ఆమె గర్భవతి అయింది. ఈ కారణంగా ఆమె ఏకాంతం కోసం దూర ప్రదేశానికి వెళ్ళిపోయింది. ఆ తరువాత పురిటి నొప్పులు ఆమెను ఒక ఖర్జూరపు చెట్టు క్రిందికి చేర్చాయి. "అయ్యో! నేను ఇంతకు మును పే చచ్చిపోయి వుంటే, లోకులు నన్ను మరచిపోయి ఉంటే బావుండునే!" అని ఆమె బాధపడసాగింది.*

*అంతలో (దైవదూత) క్రింది నుంచే ఆమెను పిలిచి ఇలా అన్నాడు. "బాధపడకు, నీ ప్రభువు నీక్రింద ఒక నీటి ఊటను ప్రవహింపజేశాడు. "ఆ ఖర్జూరపు మొదలును నీవైపుకు ఊపు. తాజా ఖర్జూర పండ్లు నీపై రాల్తాయి. "ఇక హాయిగా తిను, త్రాగు, కన్నుల పండుగ చేసుకో. ఏ మనిషైనా నీకు తారసపడితే. నేను కరుణామయుని కోసం ఉపవాస వ్రతం పాటిస్తున్నాను. ఈరోజు నేను ఎవరితోనూ మాట్లాడను అని చెప్పు" ఆ తరువాత ఆమె ఆ పసివాణ్ణి ఎత్తుకుని తన జాతి వారి వద్దకు వచ్చింది. "ఓ మర్యమ్! నువ్వు పెద్ద పాపం చేశావు. ఓ హారూన్ సోదరీ! నీ తండ్రీ చెడ్డవాడు కాదు. నీ తల్లి కూడా చెడు నడత గల స్త్రీ కాదే! "అని అందరూ అన్నారు. మర్యమ్ తన పసిపిల్లవాని వైపు సైగ చేసి చూపించింది. "ఒడిలో ఉన్న ఈ పసికందుతో మేమెలా మాట్లాడగలం?" అన్నారు వారంతా. ఆ బాలుడు ఇలా పలికాడు: "నేను అల్లాహ్ దాసుడను. ఆయన నాకు గ్రంథం వొసగాడు. నన్ను తన ప్రవక్తగా నియమించాడు. "నేనెక్కడున్నా సరే ఆయన నన్ను శుభవంతునిగా చేశాడు. నేను జీవించి ఉన్నంతకాలం నమాజు, జకాతులకు కట్టుబడి ఉండమని ఆయన నాకు ఆదేశించాడు. "ఇంకా ఆయన నన్ను నా తల్లికి సేవచేసేవానిగా చేశాడు. నన్ను దౌర్జన్యపరునిగానూ, దౌర్భాగ్యునిగాను చేయలేదు.*

**(ఖుర్ఆన్ 19వ సూర మర్యమ్ 16-32వ వాక్యములు)**

**వ్యాఖ్యానం :** మర్యమ్ (అలై) ఏకాంతంగా ఉండగా జిబ్రయీల్ (అలై) మానవాకారంలో ఆమె వద్దకు వచ్చారు. ఓ అపరిచిత వ్యక్తి తన ఏకాంత వాసంలోకి జొరబడుట చూసి ఆమె నిర్ఘాంతపోయింది. సహజంగానే

భయపడింది. అతని ఉద్దేశ్యాన్ని శంకించింది. అంతలో జిబ్రయీల్ (అలై) ఆమె భయాన్ని గమనించి నువ్వు తలపోస్తున్నట్టుగా నేను దురుద్దేశంతో రాలేదమ్మా నేను నీ ప్రభువు అయిన అల్లాహ్ తరపు నుండి పంపబడ్డ దైవదూతను ఆయన నీకు కుమారుణ్ణి ప్రసాదించనున్నాడు అనే శుభవార్త వినిపించడానికి వచ్చాను అని విన్నవించుకున్నారు. అది విని మర్యమ్ (అలై) విస్తుపోయింది. నేను ఏ పురుషుని స్పర్శ కూడ ఎరుగనే ఎలాంటి తప్పుడు నడత కలిగిన దానను కానే స్త్రీ పురుషుల కలయిక వల్లే కదా సంతానము కల్గుతుంది అని వాపోయింది. అది విని జిబ్రయీల్ (అలై) జరిగేది మాత్రం ఇదే అల్లాహ్‌కు సాధ్యం కానిది ఏదిలేదు. ఆయన ఎలా అనుకుంటే అలానే జరుగుతుంది. మీ పితామహుడైన ఆదము (అలై)ను స్త్రీ పురుషులు లేకుండా సృష్టించలేదా! ఆతని భార్య హవ్వ (అలై) కేవలం పురుషుని నుండి సృజించబడలేదా! మరి మీ అందరినీ స్త్రీ పురుషుల జంటల ద్వారా అవనిలో వ్యాపింపజేసాడు. అలానే నీకు కుమారున్ని కలుగజేస్తున్నాడు ఈ సృష్టికి కర్త. ఆయనే (అల్లాహ్) ఎలా కావాలంటే అలా చేయగల శక్తి సంపన్నుడు సృష్టికి సంబంధించిన ఈ స్వరూపాలు కూడా ఆయన శక్తికి ప్రతీకలే. ఇవన్నీ నా మాటలు కావు అల్లాహ్ పలుకులు. అల్లాహ్ సృష్టి అపురూపమైనది. ఆయన తీసుకున్న నిర్ణయాన్ని కాదనే శక్తి ఎవ్వరికి లేదు. దానికి తిరుగుండదు అని జిబ్రయీల్ (అలై) మర్యమ్ (అలై)తో చెప్పారు. అల్లాహ్ ఆజ్ఞతో మర్యమ్ (అలై) గర్భవతి అయ్యింది జనుల ఎత్తిపొడుపుల నుండి నిందల నుండి తప్పించు కునేందుకు ఏకాంత ప్రదేశానికి వెళ్ళిపోయింది. ఇది ఆమెకు ఓ పరీక్షా సమయం. అలా కూర్చుని రోధిస్తూ ఉండేది. ఇన్నాళ్ళు నన్ను అందరూ పుణ్యవతిగా ఉత్తమమైన గుణాలుగల దానినని పొగిడేవారు. నాకు వచ్చిన గర్భం గురించి నేను అన్నెం పున్నెం ఎరుగను అని చెప్పినను ఎవరు నమ్మరు వారు అడిగే ప్రశ్నలకు ఏమని సమాధానం చెప్పను అంటూ రోధిస్తూ

ఇలాంటి స్థితి రాకముందే చచ్చిపోయినా బాగుండేది, జనులు నన్ను మరిచి పోయివుండే వారు అనుకుంటు రోధించింది మర్యమ్ (అలై) కొండపైకి వెళ్ళి అక్కడ ఎండు ఖర్జూరపు చెట్టు క్రింద బండపై కూర్చుంది అప్పుడు లోయ దిగువనుండి జిబ్రయీల్ (అలై) మర్యమ్ (అలై)తో ఇలా అన్నారు. నీవు కూర్చున్నచోట నీ కాళ్ళ క్రింద ఓ నీటి ఊట పుడుతుంది. ఖర్జూరపు చెట్టుకి ఖర్జూరపు పళ్ళు కాస్తాయి. నీవు ఖర్జూరపు చెట్టు మొదలు పట్టుకుని ఊపితే నీపై ఖర్జూరపు పళ్ళు రాలతాయి. వాటిని భుజించి ఈ నీళ్ళు సేవించు ఎవరైనా నీ వద్దకు వస్తే నేను ఉపవాసదీక్షలో ఉన్నాను. మౌనవ్రతం పాటిస్తున్నాను అని చెప్పు. ఇలా బిడ్డ ప్రసవించే వరకు చెయ్యమనిరి. బిడ్డ జన్మనిచ్చిన తరువాత పిల్లవాణ్ణి ఎత్తుకుని తన జాతి వారి వద్దకు వచ్చింది. ఆమె చేతిలో పసికందును చూసి జనం ఆమె చుట్టు చేరి రకరకాలుగా మాట్లాడ సాగారు. నీ తల్లిదండ్రులు ఇలాంటి వారు కాదే. నీవు ఇంతటి నీచాతి నీచమైన పని ఎలా చేసావు అంటూ నిందించసాగారు. అంతట ఆమె నేను మౌనవ్రతంలో ఉన్నాను మీ ప్రశ్నలకు సమాధానం నా పిల్లవాడు చెబుతాడు అడగండి అన్నట్లు సైగ చేసింది. ఈ పసికందు మాకు ఎలా సమాధానం చెబుతాడు? అంటూ అటువైపు చూసారు. ఆ సమయంలో పసి పిల్లవాడు అయిన ఈసా (అలై) (ఏసు) కు అల్లాహ్ మాట్లాడే శక్తిని ప్రసాదించాడు ఈసా (అలై) వారు ఇలా అన్నారు నేను అల్లాహ్ యొక్క దాసున్ని ఆయన నాకు గ్రంథం ఇచ్చాడు నన్ను ప్రవక్తగా నియమించాడు. నమాజు చదవమని విధి దానం (జకాత్) ఇవ్వమని ఆజ్ఞాపించాడు. తల్లికి సేవచేసేవానిగా చేసాడు అంతే కాకుండా దౌర్జన్యపరునిగా దౌర్భాగ్యునిగా చేయలేదు. ఇక్కడ తల్లిని సేవించేవానిగా దౌర్జన్యపరునిగా దౌర్భాగ్యునిగా చేయలేదు. అనటంలో అర్థం ఏమిటంటే తల్లిని సేవించని వానికంటే తల్లిని గౌరవించని వానికంటే పరమ దౌర్భాగ్యుడు ఎవడుంటాడు. ఈ పసితనంలో మాట్లాడే మహిమను యేసుకు ఎవరు ప్రసాదించారు?

ఒక్కసారి ప్రియ పాఠకులారా ఆలోచించండి! ఆ మహిమ సర్వసృష్టి కర్తయగు అల్లాహ్ యే ప్రసాదించాడని ముమ్మాటికి చెప్పవచ్చు. మనం మరి దైవంగా ఎవరిని నమ్మాలి? యేసునా? అల్లాహ్‌నా?

*(మర్యమ్‌ను ఉద్దేశించి) దైవదూతలు ఇలా అన్నారు. "ఓ మర్యమ్! అల్లాహ్ (తన సేవ కొరకు) నిన్ను ఎన్నుకున్నాడు. నిన్ను పరిశుద్ధురాలిగా చేశాడు. ప్రపంచంలోని మహిళలందరిపై నీకు ప్రాధాన్యతను ఇస్తూ నీ ఎంపిక చేసాడు." (కనుక) ఓ మర్యమ్! నువ్వు నీ ప్రభువుకు విధేయత చూపు. ఆయనకు సజ్దా చెయ్యి (ఆయన సాన్నిధ్యంలో సాష్టాంగపడుము) 'రుకూ' చేసే వారితో పాటు నువ్వూ రుకూ చెయ్యి (వినమ్రతతో ఆయన ముందు తలవంచు)."* **(ఖుర్‌ఆన్ 3వ సూర అలి ఇమ్రాన్ 42-43వ వాక్యములు)**

*ఇవి అగోచర విషయాలలోనివి. (ఓ ప్రవక్తా ముహమ్మద్) వాటిని నీకు వహీ ద్వారా తెలియజేస్తున్నాము. మర్యమ్‌కు పోషకులుగా ఎవరుండాలి? అన్న విషయమై వారు తమ కలములు విసరినప్పుడు నీవు అక్కడ లేవు (ఈ వ్యవహారంపై) వారు గొడవ పడినప్పుడు కూడా నీవు అక్కడ లేవు. దైవదూతలు ''ఓ మర్యమ్! అల్లాహ్ నీకు తన వాక్కుకు సంబంధించిన శుభవార్తను వినిపిస్తున్నాడు. అతని పేరు మసీహ్ ఈసా బిన్ మర్యమ్ అతడు ఇహ పరాలలో గౌరవనీయుడవుతాడు. అతను (అల్లాహ్) సామీప్యం పొందిన వారిలో ఒకడు. "అతడు ఉయ్యాలలో ఉన్నప్పుడూ, పెద్దవాడైనప్పుడు నూ ప్రజలతో మాట్లాడతాడు. ఇంకా అతడు సద్వర్తనులలోని వాడై ఉంటాడు. అని అన్నప్పుడు ఆమె, నా ప్రభూ! నాకు పిల్లవాడు ఎలా పుడ్తాడు? నన్ను ఏ మనిషి తాక లేదే!" అని అన్నది. "అలాగే జరుగుతుంది. అల్లాహ్ తాను కోరినది పుట్టిస్తాడు. ఆయన ఏదైనా పనిని చేయ సంకల్పించుకుని 'అయిపో' అని అంటే చాలు, అది అయిపోతుంది. అని (దైవదూత ద్వారా) సమాధానం లభించింది. అల్లాహ్ అతనికి అక్షరజ్ఞానాన్ని, వివేకాన్ని, తౌరాతు, ఇన్జీలు గ్రంథాల జ్ఞానాన్నీ నేర్పుతాడు (అని కూడ దైవ దూతలు తెలిపారు)*

**(ఖుర్‌ఆన్ 3వ సూర అలి ఇమ్రాన్:44-48వ వాక్యములు)**

**వ్యాఖ్యానము :** మర్యమ్ (అలై) వారి కాలం నాటి మహిళలలోకల్లా గొప్ప మహిళగా అల్లాహ్ ఆమెకు గుర్తింపునిచ్చాడు. కాబట్టి మర్యమ్ (అలై) ను అల్లాహ్ ఆమె పై చూపిన కారుణ్యానికి కృతజ్ఞతగా ఆయన సాన్నిధ్యంలో మోకరిల్లమని చెప్పడం జరిగింది. కలముల విసరవలసిన అవసరం ఎందుకు ఏర్పడింది. అసలా ఏమిటా విషయం అంటే మర్యమ్ (అలై) తల్లి తను చేసుకున్న మ్రొక్కుబడి ప్రకారం మర్యమ్ (అలై) ను బైతుల్ ముఖద్దస్ (జెరుషెలేమ్)కు తీసుకువెళ్ళింది. తన మ్రొక్కుబడి విషయం అక్కడి ఇమామ్‌లకు (సంరక్షణకు) అప్పచెప్పింది. కాబట్టి ఈ అమ్మాయిని ఇక్కడ విడిచి పెడుతున్నాను అంది. మర్యమ్ (అలై) వారు తమ గురువుగారైన ఇమ్రాన్ కుమార్తె అవడం చేత ఇక్కడ ఇమాములందరు మర్యమ్ (అలై) వారి సంరక్షణా బాధ్యతలు చేపట్టేటందుకు ముందు వచ్చారు అక్కడే ఉన్న జకరియా (అలై) వారు మర్యమ్ (అలై) వారి పినతండ్రి కాబట్టి ఆమె బాధ్యతను నాకు అప్పగించడమే సరి అయినది అని వాదించసాగారు. ఇలా వాదోపవాదములు మధ్య మర్యమ్ (అలై) వారి బాధ్యత ఎవరు స్వీకరించాలనే విషయముపై అందరూ ఒక నిర్ణయానికి వచ్చారు. అది ఏమిటంటే తమ తమ చేతులలో ఉన్న కలములను నీటిలో వేస్తే ఎవరి కలము అయితే నీటి అడుగుకు వెళ్ళి తిరిగి పైకి తేలుతుందో ఆయనకే మర్యమ్ (అలై) యొక్క సంరక్షణ బాధ్యతలు అప్పగించ బడతాయని అలా అందరూ కలములు నీటిలో విసిరారు. జకరియా (అలై) వారి కలము మాత్రమే పైకి వచ్చింది. వారి ఒప్పందం ప్రకారము ఆ బాధ్యతను జకరియా (అలై) వారికి అప్పగించడం జరిగింది.

ఈ విషయం మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు నిజమైన అల్లాహ్ యొక్క ప్రవక్త అని రుజువు చేస్తుంది. కొన్ని వందల సం॥లకు ముందు జరిగిన విషయాలను అక్షర పరిజ్ఞానము గ్రంథ పరిజ్ఞానము లేకున్నా ఆనాడు జరిగిన విషయాలను వివరించడం గొప్ప గొప్ప పండితులకు

మాత్రమే తెలిసిన విషయాన్ని ముహమ్మద్ (స) తెలియజేయడం ఆయన యొక్క దైవదౌత్యాన్ని సత్యమని నిర్ధారించే ఇలాంటి విషయాలను మహాప్రవక్త ముహమ్మద్ (స) వారు తెలియజేశారు. నన్ను మహిమ పరచును అను వాక్యమునకు నిదర్శనం ఇదే.

ఈసా బిన్ మరియమ్ అంటే మర్యమ్ కుమారుడైన ఈసా అని అర్థం. మసిహ్ ఇది మస్హున్ నుంచి వచ్చిన పదం అరబీలో మసహల్ అర్జ అంటారు. అంటే అతను భువిలో సంచరించాడని దానికి అర్థం. దాని ప్రకారం మసిహ్ అనే పదానికి అత్యధికంగా సంచరించేవాడని అర్థం వస్తుంది. అంతే కాకుండా మసిహ్ అనే పదానికి మరో అర్థం చేత్తో స్పర్శించే (రుద్దే) వాడని కూడా వస్తుంది. ఈసా (అలై) ప్రవక్త దైవాదేశంతో రోగగ్రస్తులను తన చేతితో స్పర్శించి వారిని రోగము నుండి విముక్తి కలిగించేవారు కొందరు ధర్మవేత్తలు ఏమంటారంటే యూదుల క్రైస్తవుల పరిభాషలో దేవుని చేత నియమింపబడిన గొప్ప ప్రవక్తను మసిహ్ అని పిలుస్తారు. ఇక ఈసా (ఏసుక్రీస్తు) ఉయ్యాలలో ఉండగానే సంభాషించిన విషయం మనం ఇంతకుముందు చర్చించడం జరిగింది. పెద్దవాడైన తరువాత సంభాషిస్తాడన్న మాటకు అర్థం ఏమిటంటే? ఆయన పెద్దవాడైన తరువాత దైవ సందేశాన్ని అందుకొని సంస్కరణా కార్యక్రమానికి ఉ పక్రమించినప్పుడు జనుల నుద్దేశించి సంభాషిస్తాడని అని అర్థం. నన్ను ఏ మనిషి తాకలేదే, నాకు పిల్లవాడు ఎలా పుడతాడని విన్నవించుకున్న మర్యమ్ యొక్క భావము ఏమిటంటే: పిల్లవాడు పుడతాడన్న వార్త మర్యమ్‌కు ఆశ్చర్యంలో ముంచెత్తి ఉండవచ్చు. కాని అల్లాహ్ యొక్క శక్తి సామర్థ్యాల ముందు ఇదేమీ కష్టకార్యం కాదు. భౌతిక ప్రాకృతిక విధానానికి విరుద్ధంగా కూడా ఆయన ఏదైనా చేయగలుగుతాడు. ప్రాణము ఉన్నదాని నుండి ప్రాణం లేని దాన్ని, ప్రాణం లేనిదాని నుండి ప్రాణమున్న దాన్ని సృష్టించగల సమర్థుడు. ఆ అల్లాహ్ అయిపో అన్న ఒక్క మాటతో తాను తలచినదల్లా చేస్తాడు.

*మేము నూహునూ, ఇబ్రహీమును ప్రవక్తలుగా చేసి పంపాము. మరి వారిద్దరి సంతతిలో ప్రవక్త పదవిని, గ్రంథ పరంపరను ఉంచాము. అయితే వారిలో కొందరు సన్మార్గభాగ్యం పొందగా, అత్యధికులు అవిధేయులయ్యారు. మరి వారి వెనుకే మేము మా ప్రవక్తలను నిరంతరం పంపసాగాము. వారి తరువాత మర్యమ్ కుమారుడైన ఈసాను పంపాము. అతనికి ఇన్జీలు గ్రంథాన్ని వొసగాము. అతన్ని అనుసరించే వారి హృదయాలలో మృదుత్వాన్ని, జాలిని, సృజించాము. మరైతే సన్యాసత్వాన్ని (రహ్బానియత్ను) వారంతట వారే ఆవిష్కరించారు. మేము మాత్రం దీనిని వారిపై విధించలేదు. దైవ ప్రీతిని తప్ప! మరివారు దానికి తగు రీతిలో కట్టుబడి ఉండలేకపోయారు. అయినప్పటికీ మేము వారిలో విశ్వసించిన వారికి వారి పుణ్య ఫలాన్ని ప్రసాదించాము. వారిలో అధికులు మాత్రం అవిధేయులుగా తయారయ్యారు.*

**(ఖుర్ఆన్ అల్హదీద్ 57వ సూర 26-27 వాక్యములు)**

*మర్యమ్ కుమారుడైన ఈసా, "ఓ ఇస్రాయీలు సంతతి వారలారా! నేను మీ వైపు అల్లాహ్ తరుపున పంపబడిన ప్రవక్తను. నాకు పూర్వం వచ్చిన తౌరాతు గ్రంథాన్ని ధృవపరుస్తున్నాను. నా తరువాత రాబోయే ఒక ప్రవక్తను గురించి శుభవార్తను ఇస్తున్నాను. అతని పేరు అహ్మద్" అని చెప్పినప్పటి సంగతి (కూడా స్మరించదగినదే). తీరా అతను స్పష్టమైన నిదర్శనాలను తీసుకు వచ్చినప్పుడు, "ఇది పచ్చి ఇంద్రజాలం" అనివారు అన్నారు (తేలిగ్గా కొట్టి పారేశారు).* **(ఖుర్ఆన్ 61వ సూర సఫ్ 6వ వాక్యము)**

**(57:26-27, 61:6) వాఖ్యానము** పై వచనములో ముందుగా చెప్పబడిన విషయము ఏమిటంటే నుహు, ఇబ్రాహీమ్ (అలై) మాదిరిగానే చాలా మంది ప్రవక్తలను అల్లాహ్ పంపియున్నాడు. అదే విధంగా మర్యమ్ కుమారుడైన ఈసా (అలై) (ఏసుక్రీస్తు) ను కూడా ప్రవక్తగా ఎన్నుకొని ఇన్జీలు గ్రంథాన్ని ఆయనకు ఇవ్వడం జరిగింది. కాబట్టి ఈసా (ఏసుక్రీస్తు)

(అలై) దేవుని యొక్క ప్రవక్త మాత్రమే అని రుజువు అగుచున్నది. ఇదే విధంగా ఈసా (అలై)ను అనుసరించేవారి గురించి కూడా ఈ వచనములో తెలియజేయడం జరిగింది. ఈసా (అలై)ను అనుసరించేవారి మనస్సులో మృదుత్వాన్ని, జాలిని అల్లాహ్ కలుగజేసాడు. వారిని ఒకరి పట్ల మరొకరు దయాభావం ప్రేమా ఆప్యాయతలు కలిగి ఉండేలా చేసాడు. కాని వారిలో కొందరు సంసార బాంధవ్యాలకు దూరంగా సన్యాస జీవితం గడపసాగారు. ఇది వారికి వారుగా ఏర్పర్చుకున్న విధానము వీరు ప్రాపంచిక జంఝాటాలను తృజించి కొండల్లో కోనల్లోపోయి ఆరాధనలు చేసేవారు ఇలా జరగటానికి ముఖ్య కారణము ఏమిటంటే ఈసా (అలై) తరువాత కొంతమంది రాజులు తౌరాతు ఇన్జీలు (బైబిలు) గ్రంథాలలో మార్పులు చేర్పులు చేశారు. ప్రజా బాహుళ్యంలో ఒక వర్గం వారు ఈ సవరణలను అంగీకరించలేక ఈ మార్పులకు అనుగుణంగా జీవనం సాగించలేక ఆ కాలం నాటి రాజులకు భయపడి పర్వత గుహలను, అడవులను ఆశ్రయించారు. క్రైస్తవ జగతిలో సన్యాసత్వానికి దారి తీసిన ప్రధాన కారణం ఇదే. కాని నేటి తరం వారు తమ పూర్వీకుల పోకడలను గుడ్డిగా అనుసరించి జనవాసాలకు దూరంగా కఠోర అభ్యాసాలు చేస్తూ బ్రతకటమే ధర్మనిష్ఠ అనుకున్నారు. తమను తాము చర్చిలకు, ఆశ్రమాలకే పరిమితం చేసుకొని సంసార బంధనాలను త్రెంచుకున్నారు. అందుకే అల్లాహ్ వీరు చేస్తున్న ఇటువంటి చర్యలను వారంతట వారే ఆవిష్కరించుకున్న పోకడగా పేర్కొన్నాడు. అల్లాహ్ వారిని కేవలం అల్లాహ్ ప్రసన్నతను చూరగొనే పనులు చేయమని మాత్రమే వారిని ఆదేశించాడు. కాని వారు దైవ ప్రసన్నతను అన్వేషించే ప్రయత్నంలో ఇటువంటి పోకడలను ప్రారంభించారు. దైవ ధర్మంలో కొత్త పుంతలు తొక్కినంత మాత్రాన దైవ ప్రసన్నత ప్రాప్తించదని అల్లాహ్ తన గ్రంథాలలో స్పష్టంగా తెలియజేయడం జరిగింది.

దైవ ధర్మంలో ప్రజలు త్రొక్కే ఆ కొత్త పుంతలు ఎంత ఆకర్షణీయంగా అందంగా ఉన్నా సరే అది దురాచారమే అవుతుంది. ప్రతీ దురాచారం నరకానికి తీసుకుపోతుంది. అల్లాహ్ సూచించిన విధంగా ఆయనకు విధేయత చూపినప్పుడే ఆయన యొక్క ప్రసన్నత ప్రాప్తిస్తుంది. అల్లాహ్ ఇలాంటి వారి నుద్దేశించి ఇలా అన్నాడు. దైవ ప్రీతిని పొందాలనే ఉద్దేశ్యంతో వారు వైరాగ్యాన్ని కనిపెట్టడమైతే చేశారు గాని దానికి వారు కట్టుబడి ఉండలేక పోయారు. ఇలా లేనిపోని పనులకు అల్లాహ్ సహాయం ఉండదు. ఇలాంటి పోకడల వలన షైతాను వలలో పడిపోతారు. దీనిలో ఎటువంటి సందేహం లేదు. క్రైస్తవుల విషయంలో కూడా ముమ్మాటికి ఇలానే జరిగింది.

ఈసా (ఏసు) (అలై) వారు ఇస్రాయీల్ వంశం వారిని ఉద్దేశించి వారితో ఇలా చెప్పారు నేను అల్లాహ్ పంపిన ప్రవక్తను మాత్రమే. తౌరాతు మోషే ధర్మశాస్త్రాన్ని ధృవపరచుటకే వచ్చితిని గాని కొట్టివేయుటకు రాలేదు. దాని భావం ఏమిటంటే నేను ఇచ్చే సందేశము తౌరాతు గ్రంథంలో చెప్పబడిన విషయాలు అన్నీ అల్లాహ్ తరుపు నుండి చెప్పబడిన సత్యవాక్కులు (సత్యం) ప్రవక్త మూసా (అలై) అయినా, నేనైనా చెప్పేది ఒక్కటే మేమిద్దరం నడిచేబాట ఒక్కటే. సత్యమార్గం, మేము బోధించిన బోధన ఒక్కటే. అందుచేత మీరు మూసా (అలై) హరూన్, దావూదు సులైమాన్ (అలై) వార్లను నమ్మి నడుచుకున్నట్లే నన్ను నమ్మండి నేను కూడా వారిలాంటి ఒక ప్రవక్తను మాత్రమే అన్నారు (ఏసు) ఈసా (అలై). అంతేకాకుండా తన తరువాత రాబోయే అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స) గురించి కూడ శుభవార్తను తెలియజేశారు. ఆయనే ఆ ప్రవక్త, ఆదరణ కర్త, సత్య స్వరూపి, అహ్మద్. ఇదే విషయమై ముహమ్మద్ (స) వారు ఇలా చెబుతుండేవారు. నేను నా పితామహుడైన ఇబ్రహీము ప్రార్ధనా ఫలాన్ని (ఏసు) ఈసా (అలై) యొక్క శుభవార్తకు ప్రతీకను కూడా. ఏసు చెప్పిన

ప్రకారం నా తరువాత అహ్మద్ అనే ప్రవక్త (స) వస్తారు. ఈ హదీసు కూడా ధృవపరుస్తుంది.

జుబైర్ బిన్ మతఅమ్ (ర) ఉల్లేఖనం ప్రకారంగా మహాప్రవక్త ముహమ్మద్ (స) వారు ఈవిధంగా తెలిపారు. నాకు ఐదు పేర్లున్నవి. 1. ముహమ్మద్ 2. అహ్మద్ 3. మాహీ 4. హషిర్ 5. ఆఖిబ్ (నా తరువాత ఎవ్వరుకూడా ప్రవక్త పదవి పొందరు. నేనే చివరి ప్రవక్తను.

**(బుఖారి 5 హదీస్ 3532, పేజి 55-56 & బుఖారి 6 హదీసు 4896, పేజి 432)**

కాబట్టి సత్యన్వేషకులైన వారు (ఏసు) ఈసా (అలై) వారిపై నిజమైన విశ్వాసం కనబర్చి ఆయన బోధనలకు అనుగుణంగా నడుచుకోవాలంటే చిట్టచివరి మహాప్రవక్త ముహమ్మద్ (స) వారిని అనుసరించక తప్పదు. ఇలా చేసిన నాడే పరలోక రాజ్య సాఫల్యం పొందగలరు. అలా కాకుండా గుడ్డిగా తమ అధర్మ పండితుల మాటలు నమ్మి ఆచరించినట్లు అయితే అలాంటి వారు మార్గభ్రష్టులై వారు చేసిన కర్మలన్నీ బూడిదలో పోసిన పన్నీరుగానే మారిపోతాయి.

(ఏసు) ఈసా (అలై) గురించి వివరిస్తూ ఇలా చెప్పబడింది.

***ఇంకా అతను ఇస్రాయీలు వంశీయుల వైపుకు ప్రవక్తగా పంపబడతాడు. (వారినుద్దేశించి ఆయన ఇలా అంటాడు) "నేను మీ వద్దకు మీ ప్రభువు దగ్గర నుంచి సూచనను తీసుకువచ్చాను. నేను మీ కోసం పక్షి ఆకారం ఉన్న ఒక మట్టి బొమ్మను తయారు చేసి అందులో ఊదుతాను. అది దైవాజ్ఞతో పక్షి అవుతుంది. ఇంకా నేను దైవాజ్ఞతో పుట్టు గ్రుడ్డిని, కుష్ఠురోగిని బాగు చేస్తాను. మృతులను బ్రతికిస్తాను. మీరు తినేవాటినీ, మీరు మీ ఇండ్లలో నిలువచేసి ఉంచిన వాటిని గురించి (కూడా) చెబుతాను. మీరే గనక విశ్వసించేవారైతే ఇందులో మీ కొరకు గొప్ప సూచన ఉంది."***

**(ఖుర్ఆన్ 3వ సూర అలి ఇమ్రాన్ :49వ వాక్యం)**

**వ్యాఖ్యానం :** ఏసు కేవలం ఇశ్రాయేలు చెదిరిపోయిన గొఱ్ఱెల వద్దకే (రక్షకుడు) ప్రవక్తగా వచ్చెనని అన్యజనుల వద్దకు కాదని ఈ వాక్యం ద్వారా తెలుస్తుంది. ఈసా (అలై) వారు తన గురించి తాను ఇలా చెప్పుకున్నారు. తాను కేవలం అల్లాహ్ యొక్క దాసుడను (ముస్లిం) మరియు ప్రవక్తను మాత్రమే. తన ద్వారా జరుగుతున్నదంతా ఒక మహిమాన్వితం (మెజిజా) మాత్రమే వీటిని నేను నా శక్తి సామర్థ్యాలతో చేస్తున్నవి కావు. ఇదంతా దైవాజ్ఞ వలనే జరుగుతోంది. ఇందులో నా గొప్పతనం ఏమీలేదు అని ఆయన స్పష్టం చేశారు. ఇబ్నెకసీర్‌లో ఈ వచనమును గురించి ఇలా వ్యాఖ్యానించబడింది. అల్లాహ్ ప్రతి ప్రవక్తకూ అతని కాలపు స్థితిగతులను బట్టి కొన్ని మహిమలు వారికి ప్రసాదిస్తాడు. ఆ ప్రవక్తను ప్రజలు సత్యవంతుడుగా, ఔన్నత్యం గలవాడుగా నమ్మాలన్నదే దాని అసలు ఉ ద్దేశ్యం. ఉదాహరణకు దైవ ప్రవక్త మూసా (అలై) కాలంలో ప్రజల్లో చేతబడి, మంత్ర విద్యలు, కనికట్టు విద్యల యొక్క ప్రభావం ఎక్కువగా ఉండేది. అందుకనే మూసా (అలై) వారికి అల్లాహ్ అత్యంత శక్తివంతమైన మహిమను ప్రసాదించాడు. దాంతో మూసా (అలై) మాంత్రికుల మంత్రతంత్రాలతో చేస్తున్న కనికట్టు విద్యను పటాపంచలు చేసారు. కఠోర దీక్షతో వారు సాధించిన మాంత్రిక విద్యకు ఈ భూమిపై ఎదురే లేదు అని భావించిన మాంత్రికులకు మూసా (అలై) వారి వద్ద ఉన్నది. సాధారణ శక్తి కాదని అర్థం అయిపోయింది.

మూసా (అలై) వారు చెబుతున్నది నిజమేనని ఆయన నిజమైన దైవ ప్రవక్త అని మాంత్రికులు నమ్మారు. అదే విధంగా వెంటనే ఇస్లాం స్వీకరించారు. ఈసా (అలై) వారి కాలంలో ఇశ్రాయేలు దేశంలో వైద్య, వ్యాధి నివారణలతో ఎంతో ప్రావీణ్యం కలిగినవారు ఉండేవారు. ఆనాటి వైద్యులు ఎన్నో దీర్ఘకాలిక రోగాలను నయం చేసేవారు. అందుకే అల్లాహ్ (ఏసు) ఈసా (అలై) వారికి ఇశ్రాయేలు దేశంలో ఇలాంటి మహిమలు చేసే శక్తి ఇచ్చాడు. వాటిని ఆనాటి వైద్యులు చేయలేనటువంటివి అవి

మృతుడ్ని బ్రతికించడం, పుట్టు గ్రుడ్డువానికి చూపును ప్రసాదించటం, కుష్ఠురోగిని నయం చేయడం వంటివి. ఈ మహిమలే కాకుండా ఈసా (అలై) వారి వద్దకు వచ్చే వారి వారి ఇండ్లలో నిలువ ఉన్న మరియు వారు భుజించిన వాటి గురించి కూడా చెప్పేవారు. అంతేకాకుండా అందరూ చూస్తుండగానే మట్టితో పక్షిని చేసి దానిలో ఊదితే దానిలో ప్రాణం వచ్చి అది ఎగురుకుంటూ వెళ్ళేది. ఇలాంటి అద్భుతాలు (ఏసు) ఈసా (అలై) వారితో అల్లాహ్ చేయించి ఆయన నిజమైన దైవ ప్రవక్త అని రుజువు చేసాడు. మూసా (అలై) ఎలా అయితే దేవుని ప్రవక్త అలానే ఈసా (అలై) కూడా దేవుని ప్రవక్త మాత్రమే. దేవుడు మాత్రం కాదు అనే విషయాన్ని మనం గ్రహించాలి.

***ఓ గ్రంథ వహులారా! మీరు మీ ధర్మం విషయంలో అతిగా ప్రవర్తించకండి. సత్యం తప్ప మరో మాట అల్లాహ్‌కు ఆపాదించకండి. మర్యమ్ కుమారుడైన ఈసా మసీహ్ కేవలం దైవ ప్రవక్త మరియు (అయిపో అన్న) దైవ వాక్కు (ద్వారా పుట్టించబడిన వారు) మాత్రమే. దాన్ని ఆయన (అల్లాహ్) మర్యమ్ వైపు ప్రయోగించాడు. ఇంకా ఆయన (ఈసా) దేవుని దగ్గరి నుంచి వచ్చిన ఆత్మ మాత్రమే. కాబట్టి మీరు అల్లాహ్‌నూ, ఆయన పంపిన ప్రవక్తలందరినీ విశ్వసించండి. దేవుడు 'ముగ్గురు' అని అనకండి. ఈ (త్రిత్వం) వాదనను మానండి. ఇందులోనే మీకు మేలుంది. ఆరాధ్యుడగు అల్లాహ్ ఒక్కడు మాత్రమే. ఆయనకు కుమారుడు ఉన్నాడనే విషయానికి ఆయన అతీతుడు, పరిశుద్ధుడు. ఆకాశాలలోనూ, భూమిలోనూ ఉన్నదంతా ఆయనకు చెందినదే. కార్య నిర్వాహకారిగా అల్లాహ్ ఒక్కడే చాలు.***

**(ఖుర్ఆన్ 4వ సూర నిసా :171వ వాక్యం)**

**వ్యాఖ్యానం :** క్రైస్తవులు ఈసా (అలై) విషయంలోనూ, ఆయన తల్లిగారైన మర్యమ్ (అలై) విషయంలోనూ హద్దులు మీరి ప్రవర్తించారు అనే విషయాన్ని ఇక్కడ ప్రస్తావించడం జరిగింది. ఈసా (అలై) మరియు మర్యమ్ (అలై) వారిని దైవదౌత్య స్థానం నుండి లేపి దైవత్వపు స్థానంలో ప్రతిష్ఠించారు.

దేవుణ్ణి పూజించినట్లుగానే వారిద్దరినీ పూజించసాగారు. దీనికి సంబంధించిన ఒక హదీసు కూడా గుర్తుకు వస్తుంది. అదేమనగా

ఇబ్నెఅబ్బాస్ (ర) ఉల్లేఖనం ప్రకారం ముహమ్మద్ (స) వారిట్లు తెలిపిరి. మీరు ప్రళయం రోజు సమావేశ పరచబడతారు. కొంత మందిని నరకంవైపు (దైవదూతలు) తీసుకొనిపోతుండగా నేను కూడా ఏసు పలికినట్లుగానే "నేను వారియందు ఉన్నంతకాలం వారి స్థితిని కనిపెట్టి యున్నాను. నీవు నన్ను ఎత్తుకున్న తరువాత నీవే వారిని కనిపెట్టి ఉన్నావు." **(బుఖారి 6 హదీస్ 4625 & 4626 పేజి 176)**

అంటే నేను వారిలో ఉన్నంతకాలం మీ పూర్ణ హృదయంతో మీ పూర్ణ ఆత్మతోను, మీ పూర్ణ వివేకంతో, మీ పూర్ణ బలంతో మన దేవుడైన అల్లాహ్‌ను మాత్రమే సేవింపమని చెప్పితిమి. నీవు నన్ను లేపుకున్నంత వరకు ఇలానే కనిపెట్టి ఉన్నాను. తరువాత వారు ఏమేమి చేశారో నాకు తెలియదు ప్రభువా అని మొర పెట్టుకుంటారు. అంతేకాదు, ఏసుక్రీస్తును భక్తితో ఆరాధించి, అనుసరించే మతాధికారులను సహితం క్రైస్తవులు దైవాంశ సంభూతులుగా తలపోయసాగారు. ధర్మా ధర్మాలను నిర్ణయించే (ఏది ధర్మ సమ్మతం మరేది నిషిద్ధం అనే దానిని ఖరారు చేసే) అధికారం ఆ మతాధికారులకు కట్టబెట్టి దైవ ధర్మంలో ఇతరుల జోక్యాన్ని కల్పించి దేవుని మాటకన్నా వారికే ఎక్కువ విలువనిచ్చారు. ఉదాహరణకు తౌబా సూరాలో చెప్పబడినట్లు **"వారు అల్లాహ్‌ను వదలి తమ పండితులను సన్యాసులను తమ ప్రభువులుగా చేసుకున్నారు."** హదీసు ప్రకారం ప్రభువుగా చేసుకోవటమంటే వారు ధర్మసమ్మం (హలాల్) అని చెప్పిన దాన్ని హలాల్ గాను, నిషిద్ధం (హరామ్) అని చెప్పినదాన్ని హరామ్ గాను భావించడమే. వాస్తవానికి ఆ అధికారం కేవలం అల్లాహ్‌కు మాత్రమే ఉంది. అయితే యూదులు క్రైస్తవులు ఈ హక్కును తమ మతాధిపతులకు కట్టబెట్టారు. అంతేకాకుండా ఈ వచనములో దేవుడు ఒక్కడే అంటూనే దేవుళ్ళు ముగ్గురు అంటున్నారు. దేవుళ్ళు ముగ్గురని లేదా ముగ్గురు దేవుని ప్రతిరూపాలని

ఈ త్రిత్వాన్ని మాని ఒకే సృష్టికర్తను ఆరాధించండి అని చెప్పబడింది. (ఏసు) మర్యమ్ పుత్రుడైన ఈసా (అలై) కేవలం దైవప్రవక్త మాత్రమే. ఈసా (అలై) తండ్రి లేకుండానే పుట్టారు. ఈ వాక్కు దైవదూత జిబ్రయీల్ ద్వారా హజ్రత్ మర్యమ్ వరకు చేరింది. దేవుని ఆత్మ (రుహుల్లాహ్) అంటే దైవాజ్ఞ మేరకు హజ్రత్ జిబ్రయీల్ మర్యమ్‌పై ఉదటం ఈ విధంగా దైవ ప్రవక్త ఈసా (అలై) దైవదూత ద్వారా మర్యమ్‌వైపు వదలబడిన దైవవాక్కు అయ్యారు. అలాగే ఆయన దేవుడు జిబ్రయీల్ ద్వారా మర్యమ్ వద్దకు పంపిన ఆత్మ కూడా అయ్యారు. **(తఫ్సీర్ ఇబ్నెకసీర్)**

***"అల్లాహ్ (అంటే) మర్యమ్ కుమారుడగు మసీహ్‌యే" అని చెప్పినవారు నిస్సందేహంగా అవిశ్వాసానికి పాల్పడినట్లే. యదార్థానికి మసిహ్ స్పష్టంగా వారితో ఇలా పలికాడు "ఓ ఇస్రాయీలు వంశస్థులారా! నాకూ మీకూ ప్రభువైన అల్లాహ్‌ను మాత్రమే పూజించండి." ఎవడు అల్లాహ్‌కు సహవర్తులుగా ఇతరులను కల్పించాడో అలాంటి వానికోసం అల్లాహ్ స్వర్గాన్ని నిషేధించాడని తెలుసుకోండి. అతని నివాసం నరకాగ్ని. దుర్మార్గులకు సహాయపడే వాడెవడూ ఉండడు.***

**(ఖుర్ఆన్ 5వ సూర మాయిద 72వ వాక్యం)**

**వ్యాఖ్యానం :** పై వాక్యాలలో మొదటిగా చెప్పింది ఏమిటంటే మర్యమ్ కుమారుడగు ఈసా (అలై) ను దేవుడుగా భావించి పూజించేవారు నిస్సందేహంగా అవిశ్వాసానికి పాల్పడినట్లే. ఆయన నేను దేవుడను నన్ను ఆరాధించమని ఏనాడు చెప్పలేదు. ప్రభువా, ప్రభువా అని నన్ను పిలచువాడు పరలోకరాజ్యంలో ప్రవేశించడు. వాడు నరకవాసి అని హెచ్చరించారు.

***"అల్లాహ్ ముగ్గురిలో మూడవవాడు" అని అన్నవారు కూడా ముమ్మాటికీ తిరస్కారానికి (కుఫ్రకు) పాల్పడినట్లే. వాస్తవానికి ఒక్కడైన అల్లాహ్ తప్ప మరో ఆరాధ్య దైవం లేనేలేదు. ఒకవేళ వారు గనక తమ ఈ మాటలను మానుకోకపోతే, వారిలో తిరస్కార వైఖరిపై ఉండే వారికి బాధాకరమైన శిక్ష తప్పకుండా అంటుకుంటుంది.*** **(ఖుర్ఆన్ 5వ సూర మాయిద : 73వ వాక్యం)**

ఇబ్నె అబ్బాస్ (ర) ఉల్లేఖనం ప్రకారం మహా ప్రవక్త ముహమ్మద్ (స) ఇట్లు తెలిపిరి అల్లాహుతాఆలా ఈవిధంగా సెలవిచ్చెను. ఆదమ్ సంతానం నన్ను తిరస్కరించుచున్నది. వాస్తవానికి అలా చేయకూడదు. నన్ను దుర్భాషలాడుచున్నారు. వాస్తవానికి అలా ప్రవర్తించరాదు.

నన్ను తిరస్కరించుట ఏమనగా నేను వారికి తిరిగి (మరణాంతరం) లేపుటలో ఆసక్తుడని భావించుట. దుర్భాషలాడుట అనగా నేను సంతాన వంతుడని, కుమారుడు, కుమార్తెలు గల్గి ఉన్నానని భావిస్తున్నారు. కాని వాస్తవంగా, నేను ఈ విషయాలకు అతీతుణ్ని పవిత్రుడ్ని, నాకు భార్యబిడ్డలు లేనే లేరు. **(బుఖారి 6 హదీస్ 4482 పేజి 73)**

**వ్యాఖ్యానం :** ఓ ఇశ్రాయేలులారా! చెవియొగ్గి వినుడి "మన దేవుడైన అల్లాహ్"ను మాత్రమే ఆరాధించుము. అలా కానిచో నరకానికి వెళ్తాడు సుమా అని హెచ్చరించారు. అయినా సరే కొంతమంది నజరాన్ ఈసా (ఏసు) దైవ కుమారుడని మక్కా అవిశ్వాసులు దైవదూతల (ఫరిస్తా) లను దైవ కుమార్తెలుగా భావించేవారు. దానికి ఖండిస్తూ ఈ ఖుర్ఆన్ వాక్యం అవతరించింది. సర్వ సాధారణంగా ప్రస్తుత ప్రజలలో కూడా ఇలాంటి భావనలే కూరుకు పోయాయి. ఇవన్నీ కూడా అవాస్తవాలే. దైవ విషయంలో ఇస్లాం మాత్రం తన (అల్లాహ్) అస్తిత్వ విషయంలో ఈ విధంగా తెలుపుతుంది:

(ఓ ముహమ్మద్!) వారికి ఇలా చెప్పు: ఆయన (అల్లాహ్) నిజమైన అరాధ్యుడు ఒక్కడు.

అల్లాహ్ నిరపేక్షాపరుడు (ఏ అక్కరాలేనివాడు.)

ఆయన (ఎవరినీ) కనలేదు. ఆయన (కూడా) ఎవరికి పుట్టినవాడు కాడు. ఆయనకు సరిసమానుడు పోల్చదగినవాడు ఎవడూ లేడు.

**(ఖుర్ఆన్ 112వ సూర ఇఖ్లాస్ :1-4వ వాక్యం)**

*మర్యమ్ కుమారుడైన మసీహ్ ఒక ప్రవక్త తప్ప మరేమీ కాదు. ఆయనకు మునుపు కూడా ఎంతోమంది ప్రవక్తలు గతించారు. ఆయన తల్లి సద్వర్తనురాలు. ఆ తల్లీ కొడుకులిరువురూ అన్నం తినేవారే. చూడు మేము వారి ముందు ఏవిధంగా నిదర్శనాలను విశదీకరిస్తున్నామో! అయినా వారు ఎలా తిరిగిపోతున్నారో చూడు!* **(ఖుర్ఆన్ 5వ సూర మాయిదా :75వ వాక్యం)**

*స్పష్టమైన నిదర్శనాలను తీసుకొని వచ్చినప్పుడు ఈసా (ఏసుక్రీస్తు) (అలై) ఇలా అన్నాడు "నేను మీ దగ్గరకు వివేకాన్ని తెచ్చాను. మీరు విభేదించుకుంటున్న కొన్ని విషయాల వాస్తవికతను విడమర్చి చెప్పటానికే వచ్చాను. కనుక మీరు అల్లాహ్‌కు భయపడండి. నాకు విధేయత చూపండి. "నిజానికి నా ప్రభువూ, మీ ప్రభువూ అల్లాహ్ మాత్రమే. కాబట్టి మీరంతా ఆయన్నే ఆరాధించండి. ఇదే రుజుమార్గం."*

**(ఖుర్ఆన్ 43వ సూర జ్జుఖ్రుఫ్: 63-64వ వాక్యం)**

**వ్యాఖ్యానం:** ఈసా (అలై) వారు పాలుత్రాగు ప్రాయంలోనే మాట్లాడడం మొదలుపెట్టి, అన్నిటికన్నా ముందు తాను అల్లాహ్ యొక్క దాసుణ్ణి (ముస్లిం) అని ప్రకటించారు. నిశ్చయంగా అల్లాహ్ నాకూ ప్రభువే... మీకు ప్రభువే. కాబట్టి మీరంతా ఆయన దాస్యమే చేయండి. ఇదే రుజుమార్గం. ఈసా (అలై) ఏసుక్రీస్తు పాలు త్రాగే వయసులోనే తాను దేవునిదాసుణ్ణి, దేవుని ప్రవక్తను అని చెప్పటమేగాక, పెద్దయిన తర్వాత కూడా ఇదే ప్రకటన చేసారు. దాంతో పాటు (షిర్క్) బహు దైవారాధన యొక్క భయంకరమైన పర్యవసానాన్ని కూడా స్పష్టపరిచారు. షిర్క్ మూలంగా నరకంలోకి నెట్టి వేయబడిన వాణ్ణి బయటకి తీసేవాడెవడూ ఉండడని హెచ్చరించారు.

క్రైస్తవుల్లోని ఇంకొక వర్గం వారి గురించి ఇక్కడ ప్రస్తావించటం జరిగింది. వారు త్రిత్వం పై విశ్వాసం కలిగి ఉండేవారు. దీనికోసం వారు ఇచ్చిన నిర్వచనంపై స్వయంగా వారిలోనే విబేధాలున్నాయి. మొత్తానికి

వీరు అల్లాహ్‌తో పాటు మరో ఇద్దర్ని అంటే ఈసా (అలై) (ఏసు) ను ఆయన తల్లి మర్యమ్ (అలై) ను కూడా దైవాలుగా కొలిచారు. (నేడు కొలుస్తున్నారు) కాని ఈ మేరకు (ఏసు) ఈసా (అలై) ఎన్నడూ చెప్పలేదు. పైగా మర్యమ్ మరియు ఆమె కుమారుడైన యేసు ఇద్దరు కూడా అన్నం తినేవారు, వేడి, చలి కూడా వారికి ఉందేది. నిదురించేవారు కూడా. ఈ గుణగణాలు కలిగినవారు దేవుళ్ళు ఎలా అయ్యారో చదువరులే నిర్ణయించాలి. ఈ విషయమై ఖుర్‌ఆన్‌లో 5వ సూర మాయిదా 116లో ఇలా చెప్పబడింది. తీర్పు దినాన సర్వలోక ప్రభువగు అల్లాహ్ హజ్రత్ ఈసా! (ఏసు)ను ఇలా అడుగుతాడు. మర్యమ్ కుమారుడవైన ఓ ఈసా! అల్లాహ్ (నన్ను) వదలి నిన్నూ నీ తల్లిని దైవాలుగా చేసుకోండి అని నువ్వు జనులతో చెప్పావా? అంతట ఈసా (అలై) ఓ అల్లాహ్ నీవు అన్ని ఎరిగిన వాడవు. నీకు తెలియనిది ఏదియును లేదు. ఇలాంటి విషయాలను నేను ఎన్నడూ వారికి బోధించలేదు. నేను వారి మధ్య లేనప్పుడు వారు ఏమి చేసింది నాకు తెలియదు అని విన్నవించుకుంటారు. ఏసుక్రీస్తు (ఈసా) అలై గానీ మర్యమ్ (అలై) గానీ దేవుళ్ళు కాదనడానికి వారు మానవులు మాత్రమేనని చెప్పటానికి ఇది ఒక ఉదాహరణ. (ఏసు) ఈసా (అలై) కేవలం దేవుని యొక్క ప్రవక్త మాత్రమే. ఆయన దేవుని యొక్క సందేశాన్ని ప్రజలకు విడమరచి చెప్పడానికి అల్లాహ్‌కు ఏ విధంగా భయపడాలి? ఏది నిషిద్ధం ఏది ధర్మ సమ్మతం అనే విషయాలు తెలియజేయటానికే ఆయన వచ్చారు. ఆయన కూడా అల్లాహ్‌నే ఆరాధించేవారు. ఆయన కూడా ముస్లిమే. మీకును నాకును ప్రభువు ఒక్కడే అని బోధించేవారు. దైవ సన్నిధిలో ఆరాధన చేయటంలో, ఆయన ఎదుట నిస్సహాయ స్థితిని వ్యక్తపరుస్తూ నిలబడటంలో నేనూ, మీరు సమానులమే కనుక అందరూ కలసి ఒకే దైవాన్ని ఆరాధించాలి! ఆయన దైవత్వంలో వేరొకరిని సహవర్తులుగా నిలబెట్టకుండా ఉండాలని అనేవారు. యేసు ఎలాగైతే

ప్రజలకు అల్లాహ్ వైపు ఆహ్వానించేవారో అదేవిధంగా మేము కూడా అల్లాహ్‌వైపు ఆహ్వానిస్తున్నాము. ఎవరైతే ఈ ఆహ్వానాన్ని స్వీకరిస్తారో వారు నిస్సందేహంగా సాఫల్యం పొందుతారు.

***అల్లాహ్‌కు సంతానం కలదని వీళ్ళు అంటున్నారు. (ఇలాంటి మాటలకు) ఆయన అతీతుడు, పవిత్రుడు. పైగా భూమ్యాకాశాలలో వున్న సమస్తమూ ఆయనదే. అవన్నీ ఆయన (ఆజ్ఞల)కు తల ఒగ్గి ఉన్నాయి.***
**(ఖుర్ఆన్ 2 సూర బఖర:116వ వాక్యం)**

ఇబ్నె అబ్బాస్ (ర) ఉల్లేఖనం ప్రకారం మహా ప్రవక్త ముహమ్మద్ (స) ఇట్లు తెలిపిరి అల్లాహుతాఆలా ఈవిధంగా సెలవిచ్చెను. ఆదమ్ సంతానం నన్ను తిరస్కరించుచున్నది. వాస్తవానికి అలా చేయకూడదు. నన్ను దుర్భాషలాడుచున్నారు. వాస్తవానికి అలా ప్రవర్తించరాదు.

నన్ను తిరస్కరించుట ఏమనగా నేను వారికి తిరిగి (మరణాంతరం) లేపుటలో ఆసక్తుడని భావించుట. దుర్భాషలాడుట అనగా నేను సంతాన వంతుడని, కుమారుడు, కుమార్తెలు గల్గి ఉన్నానని భావిస్తున్నారు. కాని వాస్తవంగా, నేను ఈ విషయాలకు అతీతుణ్ని పవిత్రుడ్ని, నాకు భార్యబిడ్డలు లేనే లేరు. **(బుఖారి 6 హదీస్ 4482 పేజి 73)**

***భూమ్యాకాశాలను ప్రప్రథమంగా సృష్టించినవాడు ఆయనే. ఆయన ఏ పనినైనా చేయ సంకల్పించుకున్నప్పుడు దాన్ని 'అయిపో' అని అంటే చాలు, అది అయిపోతుంది.*** **(ఖుర్ఆన్ 2 సూర బఖర:117వ వాక్యం)**

***అల్లాహ్ దృష్టిలో ఈసా (అలై) ఉపమానం ఆదం ఉపమానాన్ని పోలినదే. (ఆయన) అతన్ని మట్టితో చేసి 'అయిపో' అని ఆజ్ఞాపించగానే అతను (మనిషిగా) అయిపోయాడు.*** **(ఖుర్ఆన్ 3 అలి ఇమ్రాన్ :59వ వాక్యం)**

**వ్యాఖ్యానం :** భూమ్యాకాశాల్లో ఉన్న సకల చరాచారాలకు దేవుడు ఒక్కడే. నిఖిల జగతిలో ఉన్నవన్నీ ఆయన ఆజ్ఞలను శిరసా వహిస్తున్నాయి. అంతే కాదు, ఎలాంటి నమూనా, ఎవరి సహకారం లేకుండా భూమ్యాకాశాలను పుట్టించిన వాడు సమపాళ్ళలో వాటిని తీర్చిదిద్దినవాడూ ఆయనే తాను చేయదలచుకున్న ప్రతీ పనికోసం ఆయన అయిపో అంటే చాలు, అది అయిపోతుంది. అంతటి అద్భుత శక్తిగల మహోన్నతుడికి సంతానం కలదని వాదించడం ఎంత ఘోరపాపమో ఒక్కసారి ఆలోచించండి. అల్లాహ్ ఆదం (అలై) ను తల్లిదండ్రులు లేకుండా ఎలా పుట్టించాడో అదే విధంగా (ఏసు) ఈసా (అలై) ను తండ్రి లేకుండా పుట్టించాడు. అంతేగాని ఈసా (అలై) దేవుని యొక్క కుమారుడు కాదు. ఈసా (అలై) దేవుని యొక్క సంతానం కాదు. ఆయన కేవలం దేవుని యొక్క దాసుడు మరియు ప్రవక్త మాత్రమే. ఈ విషయాన్ని సత్యాన్వేషకులు గుర్తించాలి. గుడ్డిగా పెద్దలు స్వార్థపరులు చెప్పింది నమ్మినట్లయితే నరకాగ్నికి బలి అవ్వవలసిందే. ఒక లాజిక్ పాయింట్‌ను గ్రహించండి. ఒక వేళ తండ్రి లేకుండా పుట్టినవానికి దేవుడు అని కొలిచినచో తల్లి తండ్రి లేకుండ పుట్టించిన వానిని ఏమనాలి. మహాదేవుడా? చూడండి ఆదామునకు తల్లిలేదు తండ్రి కూడా లేడు. సర్వ సృష్టి కర్తయగు అల్లాహ్ తండ్రి తల్లి లేకుండా పుట్టించగలడు. కేవలం తండ్రి లేకుండా పుట్టించగల సమర్థుడు, మహాశక్తి సంపన్నుడని నిరూపించటానికి ఇలా పుట్టించాడు ఆ అల్లాహ్.

***"ఉజైర్ అల్లాహ్ కుమారుడు" అని యూదులంటున్నారు. "మసీహ్ (ఏసుక్రీస్తు) అల్లాహ్ కుమారుడు" అని నసారా (క్రైస్తవులు) అంటున్నారు. ఇవి వారి నోటి మాటలు మాత్రమే. తమ పూర్వీకుల్లోని అవిశ్వాసులు చెప్పిన మాటలనే వీళ్ళూ అనుకరిస్తున్నారు. అల్లాహ్ వారిని నాశనం చేయుగాక! (సత్యం నుండి) వారెలా తిరిగిపోతున్నారు!?***

**(ఖుర్‌ఆన్ 9వ సూరా తౌబా : 30వ వాక్యము)**

**వ్యాఖ్యానం :** ఇబ్నె అబ్బాస్ (ర) గారు ఉమర్ (ర) వారు ప్రసంగపీఠంపై ఈ విధంగా చెపుతుండగా విన్నాను. ప్రవక్త (స) గారు ఈవిధంగా తెలిపిరి. నన్ను (ముహమ్మద్) నా స్థానాన్ని (నా స్థాన విషయంలో మితిమీరకండి) అతిగా పెంచకండి, ఏవిధంగానైతే మర్యమ్ కుమారుడైన ఈసా (ఏసు)ను (దైవంగా) క్రైస్తవులు చేసుకున్నారో నేను కేవలం దైవ దాసుడిని మాత్రమే.

**(బుఖారి 4, హదీస్ 3445 పేజి 717)**

ఇబ్నె అబ్బాస్ (ర) ఉల్లేఖనం ప్రకారం మహా ప్రవక్త ముహమ్మద్ (స) ఇట్లు తెలిపిరి అల్లాహుతాఆలా ఈవిధంగా సెలవిచ్చెను. ఆదమ్ సంతానం నన్ను తిరస్కరించుచున్నది. వాస్తవానికి అలా చేయకూడదు. నన్ను దుర్భాషలాడుచున్నారు. వాస్తవానికి అలా ప్రవర్తించరాదు.

నన్ను తిరస్కరించుట ఏమనగా నేను వారికి తిరిగి (మరణాంతరం) లేపుటలో ఆసక్తుడని భావించుట. దుర్భాషలాడుట అనగా నేను సంతాన వంతుడని, కుమారుడు, కుమార్తెలు గల్గి ఉన్నానని భావిస్తున్నారు. కాని వాస్తవంగా, నేను ఈ విషయాలకు అతీతుణ్ని పవిత్రుడ్ని, నాకు భార్యబిడ్డలు లేనే లేరు. **(బుఖారి 6 హదీస్ 4482 పేజి 73)**

***వారు అల్లాహ్‌ను వదలి తమ పండితుల (అహ్‌బార్) ను, సన్యాసుల (రుహ్‌బాన్) ను తమ ప్రభువులుగా చేసుకున్నారు. మర్యమ్ కుమారుడైన మసీహ్‌ను కూడా. నిజానికి వారికి, ఒక్కడైన అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించ వలసిందిగా ఆజ్ఞాపించబడింది. ఆయన తప్ప మరో ఆరాధ్య దైవం లేదు. వారు నిర్ధారించుకుంటున్న భాగస్వామ్యాలకు ఆయన అతీతుడు, పవిత్రుడు.***

**(ఖుర్ఆన్ 9వ సూరా తౌబా : 31వ వాక్యము)**

**వ్యాఖ్యానం :** ఈ వచనమును అదీబిన్ హతిమ్ (రజి) విన్నప్పుడు ఆయన మహా ప్రవక్త ముహమ్మద్ (స) ను ఈవిధంగా ప్రశ్నించిరి. తమ పండితులను, సన్యాసులను ప్రభువులుగా చేసుకున్నారని ఎందుకు అనబడింది అని విన్నవించుకున్నారు దానికి ముహమ్మద్ (స) ఇలా బదులిచ్చారు. వారు తమ పండితులను ప్రత్యక్షంగా పూజించకపోవచ్చు. కాని తమ పండితులు

ధర్మసమ్మతం (హలాల్) గా ఖరారు చేసిన వస్తువులను వీరూ ధర్మ సమ్మతంగా ఖరారు చేశారు. తమ పండితులు అధర్మం (హరామ్) గా నిర్ధారించిన విషయాలను వీరూ అధర్మంగా నిర్ధారించారు. అవునా! వీళ్ళు వారిని పూజించారనడానికి ఇదే తార్కాణం అని వివరించారు. (తిర్మిజి 1 పేజి 457) ధర్మా ధర్మాలను నిర్ధారించే అధికారం కేవలం అల్లాహ్‌కు మాత్రమే ఉంది. ఈ అధికారం వేరొకరికి ఉందని ఏవ్యక్తయినా అంగీకరిస్తే అతడు ఆ పండితులను దేవునికి సమానంగా నిలబెట్టినట్లే అవుతుంది. ప్రవక్త (స) కాలంలోనే యూదులు, క్రైస్తవులు తమ ధర్మాన్ని కప్పిపుచ్చుటకు ప్రయత్నించేవారు. ఉదా : అబ్దుల్లాబిన్ ఉమర్ (రజి) గారి ఉల్లేఖనం ప్రకారం కొంతమంది యూదులు ప్రవక్త మహమ్మద్ (స) గారి దగ్గరకు (ఒక కేసు తీసుకొనివచ్చారు). తమ వంశానికి చెందిన ఒక స్త్రీ, పురుషునికి తీసుకొని వచ్చారు. వారిరువురు వ్యభిచారానికి పాల్పడ్డారు. ప్రవక్త (స) వారు వారిని ఉద్దేశించి మీ (తౌరాత్) గ్రంథంలో ఈ విషయమై శిక్ష ఏముంది? వారు జవాబుగా మేము వారిరువురిని ముఖానికి మసిపూసి కొడతాము. ప్రవక్త వారు ఈ విధంగా ప్రశ్నించారు. ఏమి తౌరాత్‌లో (రజమ్) ధుత్కరించుట (రాళ్ళు రువ్వుట) గూర్చి లేదా! లేదు మేము చూడలేదు అని జవాబిచ్చారు. అబ్దుల్లాబిన్ సలామ్ (రజి) వారు ఆ విషయంలో జోక్యం చేసుకొని వీరు అబద్ధమాడుచున్నారు. మీరేగాని సత్యవంతులైతే మీ గ్రంథాన్ని తీసుకొనిరండి. దానిని పఠించండి. తౌరాత్ గ్రంథం తీసుకురాబడింది. వారి మత విద్వాంసుడు దానిని పఠించడం ప్రారంభించారు. ఎక్కడైతే దుద్కరించే వాక్యమున్నదో దానిపై దాని చేతిని ఉంచి మొదటి వాక్యం, చివరి వాక్యం చదవసాగిరి. ఇంతలో అబ్దుల్లాబిన్ సలామ్ (రజి) అతని చేతిని తీసి ఈ వాక్యమేమిటని ప్రశ్నించిరి. అక్కడ ఉన్న యూదులందరూ ఇది దుద్కరించే రాళ్ళు రువ్విచంపే వాక్యమని ఒప్పుకున్నారు. అప్పుడు వ్యభిచారానికి పాల్పడినవారిని మదీనా మసీదునకు సమీపమున రాళ్ళతో కొట్టి చంపిరి. **(బుఖారి 6 హదీసు 4556 పేజి 124)**

*(ఆ తరువాత) "మర్యమ్ పుత్రుడైన ఓ ఈసా! అల్లాహ్‌ను వదలి నన్నూ, నా తల్లిని ఆరాధ్యదైవాలుగా చేసుకోండి అని, నీవు ప్రజలకు చెప్పావా?" అని అల్లాహ్ (నిలదీసి) అడిగే సందర్భం కూడా స్మరించు కోదగినదే. అప్పుడు ఈసా ఇలా విన్నవించుకుంటారు! "(ఓ అల్లాహ్) నిన్ను పరమ పవిత్రునిగా భావిస్తున్నాను. ఏ మాటను అనే హక్కు నాకు లేదో అలాంటి మాటను అనటం నాకేమాత్రం తగదు. ఒకవేళ నేను గనుక అలాంటి దేదైనా అని ఉంటే అది నీకు తెలిసి ఉండేది. నా మనసులో ఏముందో కూడా నీకు తెలుసు. కాని నీలో ఏముందో నాకు తెలియదు. నిశ్చయముగా సమస్త గుప్త విషయాలను ఎరిగినవాడవు.*

*'నా ప్రభువూ, మీ ప్రభువూ అయిన అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించండి' అని నీవు చెప్పమని ఆజ్ఞాపించిన విషయం తప్ప మరో మాటను నేను వారికి చెప్పలేదు. నేను వారి మధ్య ఉన్నంతకాలం వారిపై సాక్షిగా ఉన్నాను. నీవు నన్ను పైకి లేపుకున్న తరువాత నువ్వే వారిని కనిపెట్టుకొని ఉన్నావు. వాస్తవానికి అన్ని విషయాలను కనిపెట్టుకుని ఉండేవాడవు నువ్వే. ఒకవేళ నీవు వారిని శిక్షించినట్లయితే వారు నీ దాసులు. నీవు గనక వారిని క్షమించినట్లయితే నిశ్చయంగా నీవు సర్వాధిక్యుడవు వివేచనా పరుడవు.* **(ఖుర్ఆన్ 5వ సూర మాయిదా :116-118 వాక్యములు)**

**వ్యాఖ్యానం :** ఈ వచనములో తీర్పుదినము నాడు (ఏసు) ఈసా (అలై) ను క్రైస్తవులముందు నిలబెట్టి అడిగే ప్రశ్న ఓ ఈసా (అలై) నీవు సృష్టికర్తనైన (అల్లాహ్) నన్ను వదలి నీ తల్లిని, నిన్ను ఆరాధించమని వీరికి బోధించవా అని నిలదీయడం జరుగుతుంది. అప్పుడు (ఏసు) ఈసా (అలై) ఓ అల్లాహ్ నీకు తెలియంది ఏదియు లేదు. నేను వారియందు ఉన్నంతకాలం వారి స్థితిని కనిపెట్టి యున్నాను. నీవు నన్ను ఎత్తుకున్న తరువాత నీవే వారిని కనిపెట్టి ఉన్నావు. **(బుఖారి 6 హదీస్ 4625, 4626 పేజి 176)**

నీవు చెప్పమన్న విషయాలు నీవు ఆజ్ఞాపించిన విషయములు తప్ప మరే విషయాలు వారికి బోధించలేదు. నిశ్చయముగా నీవు సమస్తము ఎరిగినవాడవు. అల్లాహ్ నాకును ప్రభువే మీకును ప్రభువే కాబట్టి అందరూ ఒకే సృష్టికర్త అయిన అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించాలని చెప్పాను.

***మేము మూసాకు గ్రంథం వొసగాము. అతని తరువాత కూడా ప్రవక్తలను పంపించాము. ఇంకా మేము మర్యమ్ కుమారుడైన ఈసాకు స్పష్టమైన నిదర్శనాలు ఇచ్చాము. రూహుల్ ఖుదుస్ ద్వారా అతనికి సహాయం చేశాము. అయితే ఏ ప్రవక్త అయినా మీ మనసులకు నచ్చని విషయాలు మీ వద్దకు తెచ్చినప్పుడల్లా మీరు అహంకారం ప్రదర్శించారు. వారిలో కొందరిని ధిక్కరించారు. మరి కొందరిని హతమార్చటం కూడా చేశారు.***

**(ఖుర్ఆన్ 2వ సూర బఖర : 87వ వాక్యం)**

**వ్యాఖ్యానం :** మూసా (అలై) మాదిరిగానే ఈసా (అలై)కు కూడా గ్రంథం ఇవ్వడం జరిగింది. ఈసా (అలై)కు స్పష్టమైన నిదర్శనాలు ఇవ్వడం అంటే ఆయన తనకు ముందు పంపబడిన ప్రవక్తల బోధనల యొక్క స్పష్టమైన భావాలను ప్రజలకు బోధించేవారు. రూహుల్ ఖుదుస్ అనేది జిబ్రయీల్ దూత యొక్క బిరుదు. రూహ్ అంటే ఆత్మ ఖుదుస్ అంటే పరిశుద్ధుడు. ఈ వాక్యములో చెప్పబడిన రూహుల్ ఖుదుస్ అనే పదానికి పరిశుద్ధుని ఆత్మ అనే అర్థం వస్తుంది. జిబ్రయీల్ దూతను పరిశుద్ధుని ఆత్మ అని ఎందుకు అనటం జరిగిందంటే ఆయన అమ్రె తక్వీనీ ద్వారా ఉనికిలోకి వచ్చారు (అమ్రె తక్వీని అంటే అల్లాహ్ యొక్క ప్రత్యేక శక్తి సామర్థ్యాల ద్వారా జిబ్రయీల్ దూత ఉనికిలోకి వచ్చారు) జిబ్రయీల్ దూత గౌరవోన్నతులను ఇనుమడింపజేసే ఉద్దేశ్యంతో ఆయన్ని పరిశుద్ధుని ఆత్మ అన్నారు. అలాగే స్వయంగా ఈసా ప్రవక్తను కూడా రుహ్ అని అనటం జరిగింది. మొత్తానికి రూహుల్ ఖుదుస్ అంటే పరిశుద్ధుడైన అల్లాహ్ ఆజ్ఞ ద్వారా ఉనికిలోకి వచ్చినది అన్నమాట ఇబ్నెజరీర్ కూడా ఈ విషయాన్నే సమర్థించారు.

ప్రతీ ప్రవక్త కాలంలోను వారు ప్రవక్తలు బోధించిన విషయాలు మనస్సుకు నచ్చకపోతే అవి సత్యం అని అర్థం అయినప్పటికీ అందులో నిజం ఉందని గ్రహించినప్పటికీ అహంకారంతో ఆ మాటలను ధిక్కరించేవారు. నేటికి కూడా సమాజంలో ఇలాగే జరుగుతుంది. షైతాను కూడా సత్యాన్ని గ్రహించి కూడా నిజమేమిటో తెలుసుకుని కూడా అహంకారంతో దేవుని ఆజ్ఞనను తిరస్కరించాడు. మనిషి అయినవాడు ఆదం (అలై) మాదిరిగా తప్పు తెలుసుకుని సన్మార్గం వైపు రావాలి. షైతాను మాదిరిగా తను చేస్తున్నది తప్పు అని గ్రహించి కూడ తను చేసిన దాన్ని సమర్థించుకోవటం మంచి పద్ధతి కాదు. అవివేకం, అహంకారం అంటారు.

***ఆ ప్రవక్తల తరువాత మేము మర్యమ్ కుమారుడగు ఈసాను పంపాము. ఆయన తనకు పూర్వం వచ్చిన తౌరాతు గ్రంథాన్ని సత్యమని ధృవీకరించేవాడు. మేమతనికి ఇంజీలు గ్రంథాన్ని వొసగాము. అందులో మార్గదర్శకత్వమూ, జ్యోతి ఉండేవి. అది తనకు ముందున్న తౌరాతు గ్రంథాన్ని ధృవీకరించేది. అంతేకాదు, అది దైవభీతి కలవారికి పుణ్యాత్ములకు మార్గదర్శిని మరియు హితబోధిని కూడా.*** **(ఖుర్ఆన్ 5వ సూర మాయిదా :46వ వాక్యం)**

**వ్యాఖ్యానం :** యేసు ఇలా చెప్పెను. నేను మోషే ధర్మశాస్త్రాన్ని కొట్టివేయుటకు రాలేదు. నెరవేర్చుటకే వచ్చితిని. మూసా (అలై) వారి తౌరాతు గ్రంథాన్ని ధృవపరచినప్పటికి యూదులు ఈసా (అలై) వారిని ధిక్కరించటమే గాక ఆయన్ని అవమానపరిచేవారు. ఒకప్పుడు తౌరాతు గ్రంథం ఏవిధంగా ప్రజలకు మార్గదర్శకత్వంగా ఉండేదో అదే విధంగా ఇంజీలు (బైబిలు) మానవాళికి మార్గదర్శిగా హితోపదేశంగా ఉండేది. మరి అలాగే దివ్య ఖుర్ఆన్ అవతరించిన తరువాత తౌరాతు, ఇంజీలుతో పాటు ఇతర ఆకాశ గ్రంథాల ఆదేశాలన్నీ రద్దయిపోయాయి. ఎందుకంటే ఆ కాలంలో అవతరించిన గ్రంథాల యొక్క బాధ్యత వారి పండితులకు ఇవ్వబడింది. వారు ఇష్టానుసారంగా మార్చివేశారు. ఖుర్ఆన్ 5వ సూర

44వ వాక్యం చూడండి. కానీ ఈ ఖుర్‌ఆన్ గ్రంథం యొక్క బాధ్యత స్వయంగా అల్లాహ్ తీసుకున్నాడు. కాబట్టి దీనిలో మార్పులు చేర్పులు జరుగవు. మేమే ఈ ఖుర్‌ఆన్‌ను అవతరింపజేశాము. మరి మేమే దీనిని రక్షిస్తాము. (ఖుర్‌ఆన్ 15:9.) **ఇప్పుడు సన్మార్గానికి ముక్తికి ఏకైక సాధనం ఖుర్‌ఆన్ మాత్రమే.**

ఈ ఖుర్‌ఆన్ గ్రంథంతో అల్లాహ్ తన ఆకాశ గ్రంథాల అవతరణను పరిసమాప్తం చేసాడు. ప్రళయదినం వరకూ జన్మించ బోయే మానవులందరికీ ఈ గ్రంథమే మార్గదర్శకం మరియు మోక్షప్రదాయిని అన్న ప్రకటన కూడా ఈ మాటల్లో ఇమిడి ఉంది. దీనిపట్ల చికాకు చెందినవాడు, నుదురు చిట్లించినవాడూ ఎల్లప్పుడూ అసంతృప్తికి లోనై ఉంటాడు. దీనితో సంబంధాన్ని త్రెంచుకున్నవాడు వైఫల్యాలను చవిచూస్తూ ఉంటాడు. దీన్నిబట్టి అర్థమయ్యేదేమిటంటే అన్ని మతాలు ఒక్కటే అన్న తత్వం సరైంది కాదు. అందరి సృష్టికర్త ఒక్కడే అన్న నినాదం సత్యం. సత్యం ఎప్పుడూ ఒక్కటే. అనేకం కాదు. సత్యం మినహా మిగతావన్నీ మిథ్యే. తౌరాతు తన కాలంలో సత్య గ్రంథంగా ఉండేది. ఆ తరువాత ఇంజీలు గ్రంథం తన కాలంలో సత్య గ్రంథంగా, జ్యోతిగా అలరారింది. ఇంజీలు అవతరించిన మీదట తౌరాతు ప్రకారం ఆచరించటం అధర్మం. అలాగే ఖుర్‌ఆన్ అవతరించిన తరువాత ఇంజీలు (బైబిల్) గ్రంథం రద్దయింది. కాబట్టి ఇప్పుడు ఇంజీలు గ్రంథం ప్రకారం ఆచరించటం అధర్మం. ఇప్పుడు దివ్య ఖుర్‌ఆన్ ఒక్కటే ప్రపంచంలో దేవుని అంతిమ గ్రంథం. యావత్తు ప్రపంచానికి సమస్త మానవాళికి మార్గదర్శక గ్రంథం. ఆచరణ యోగ్యమైన దైవ గ్రంథం కాబట్టి ఈ అంతిమ దైవ గ్రంథాన్ని విశ్వసించనంత వరకూ అంతిమ దైవ ప్రవక్తగా ముహమ్మద్ (స) వారిని అంగీకరించనంత వరకూ మోక్షం లభించదు. అబుహురైరా (రజి) ఉల్లేఖనం ప్రకారం అంతిమ ప్రవక్త ముహమ్మద్ (స) ఈ విధంగా తెలిపిరి. నాకు ముందువచ్చిన ప్రవక్తలను నన్ను ఈ విధంగా పోల్చవచ్చు. ఒక

వ్యక్తి ఇంటిని నిర్మించి, దానిని అన్ని రకాలుగా అలంకరించెను గాని ఒక మూల ఒక ఇటికి వదిలి వేయబడింది. అందరూ ఆ ఇంటిని సందర్శిస్తున్నారు. ఆశ్చర్యంగా ఇలా అంటున్నారు. ఈ మూలను ఇటికి ఎందుకు చేర్చలేదో? ఆ మూల ఇటికిని నేనే అంతిమ ప్రవక్తను అని అన్నారు. **(బుఖారి 5 హదీస్ 3535 పేజి 57)**

ప్రవక్త ముహమ్మద్ (స) ఈవిధంగా బోధించారని అబుముసా అషరీ (ర) ఉల్లేఖించారు. ఏ వ్యక్తి అయితే తన బానిస స్త్రీని మంచి విద్యాభ్యాసం నేర్పి ధార్మిక విషయాలను నేర్పి, ఆమెను బానిసత్వం నుండి విడిపించి, తదుపరి ఆమెను వివాహమాడిన వ్యక్తికి రెండింతల పుణ్యఫలం లభిస్తుంది. **ఏ వ్యక్తి అయితే ముందు ఈసా (ఏసు) పై విశ్వాసం ఉంచేవాడో తరువాత నాపై (ముహమ్మద్) పై విశ్వాసం ఉంచుతాడో అలాంటి వ్యక్తికి కూడా రెండింతల పుణ్యఫలం లభిస్తుంది.**

ఏ వ్యక్తి అయితే అల్లాహ్‌తో భయభీతి కల్గి, తన యజమాని యొక్క విధేయత గల్గి ఉంటాడో అలాంటి వ్యక్తికి కూడా రెండింతలు పుణ్యఫలం లభిస్తుంది అన్నారు.

**(బుఖారి 1 హదీస్ 97వ పేజి 269 & బుఖారి 4 హదీస్ 3446 పేజి 718)**

*అప్పుడు అల్లాహ్ ఇలా అన్నాడు : ఓ ఈసా! నేను నిన్ను పూర్తిగా తీసుకుంటాను. నిన్ను నా వైపుకు లేపుకుంటాను. అవిశ్వాసుల బారినుంచి నిన్ను పరిశుద్ధునిగా చేస్తాను. నిన్ను అనుసరించిన వారిని ప్రళయదినం వరకూ అవిశ్వాసులపై పైచేయిగా ఉంచుతాను. ఆ తరువాత మీరంతా మరలిరావలసింది నావద్దకే. అప్పుడు నేనే మీ మధ్య ఉన్న పరస్పర విభేదాలపై తీర్పు చేస్తాను.*
**(ఖుర్ఆన్ 3వ సూర అలి ఇమ్రాన్ : 55 వాక్యము)**

*ఇంకా "మర్యమ్ పుత్రుడగు, దైవ ప్రవక్త ఈసాను మేము హత మార్చాము" అని అనటం వల్ల (వారు శిక్షను చవిచూసారు) నిజానికి వారు ఆయన్ని చంపనూలేదు, శిలువపైకి ఎక్కించనూ లేదు. నిజం ఏమిటంటే, వారి కొరకు*

***ఆయన్ని పోలిన వ్యక్తి రూపొందించబడ్డాడు. ఈసా విషయంలో విభేదించినవారు ఆయన వ్యవహారంలో సందేహానికి లోనయ్యారు. అంచనాలను అనుసరించటం తప్ప వారికి ఈ విషయమై ఖచ్చితంగా ఏమీ తెలియదు. అసలు వారు ఆయన్ని చంపలేదు. పైగా అల్లాహ్ ఆయన్ని తన వైపునకు ఎత్తుకున్నాడు. అల్లాహ్ సర్వాధిక్యుడు, మహావివేకి.*** **(ఖుర్ఆన్ 4వ సూర నిసా:157-158 వాక్యములు)**

**వ్యాఖ్యానం:** ఈసా (అలై) కాలంలో సిరియా ప్రాంతం రోమన్ల ఏలుబడిలో ఉండేది. వారి తరుపున ఆ ప్రాంతానికి అధికారిగా నియమితుడైన వ్యక్తి అవిశ్వాసి. ఈసా (ఏసుక్రీస్తు) కు వ్యతిరేకంగా యూదులు ఆ అధికారి చెవుల్లో ఏవేవో నూరిపోసారు. అతడు తండ్రి లేనివాడనీ, కల్లోల కారకుడనీ, చాడీలు చెప్పారు. తాము రహస్యంగా వేసిన ఎత్తుగడ పారిందని సంబరపడిపోయారు. యూదులు తమ పథకం ప్రకారం దైవ ప్రవక్త ఈసా (అలై) చంపటంలో గానీ, శిలువపైకి ఎక్కించటంలో గానీ ఫలితాన్ని సాధించలేకపోయారు. తనను చంపాలన్న యూదుల కుట్రలను గురించి తెలుసుకున్న ఈసా (అలై) తన అనుచరులైన హవారీలను సమావేశ పరిచారు. ఆ హవారీల సంఖ్య 12 లేక 17 మాత్రమే. "మీలో ఎవరైనా నా స్థానంలో ఉరికంబం ఎక్కడానికి సిద్ధంగా ఉన్నారా? ఈ త్యాగానికి సిద్ధమయ్యే వారికి దేవుడు నా రూపు రేఖలను ప్రసాదిస్తాడు" అని ఈసా (అలై) అన్నారు. వారిలో ఒక యువకడు ఈ పనికి సిద్ధం అయ్యాడు. అప్పుడు ఈసా (అలై) అక్కడి నుంచి ఆకాశం మీదికి ఎత్తుకోబడ్డారు. తరువాత యూదులు వచ్చి ఏసుక్రీస్తు రూపంలో ఉన్న ఆ యువకుడ్ని తీసుకువెళ్ళి సిలువ ఎక్కించారు. తాము ఈసా (ఏసు)ను శిలువపైకి ఎక్కించామని యూదులు భావించారు. కాని వాస్తవానికి ఈసా (అలై) అక్కడ లేరు. ఆయన సజీవ స్థితిలోనే ఆకాశంపైకి ఎత్తుకోబడ్డారు.

దైవ ప్రవక్త ఈసా (అలై) రూపు రేఖలను పోలివున్న వ్యక్తిని చంపిన తరువాత తాము ఈసా (అలై)ను తుదముట్టించామని వారిలోని ఒక

వర్గం గట్టిగా నమ్మసాగింది. కాని మరోవర్గం మాత్రం సందేహంలో పడింది. శిలువపైకి ఎక్కించబడిన వ్యక్తి ఈసా (ఏసు) కాదనీ, అతను మరో వ్యక్తి అని వారి అనుమానం ఈసా (అలై) శిలువపైకి ఎక్కించ బడ్డారన్న విషయాన్ని ఈ వర్గం త్రోసి పుచ్చసాగింది. ఈసా (అలై) ఆకాశంవైపుకు సాగిపోవటం కూడా వారు చూశారని కొంతమంది చెబుతారు. దానికి ఆధారంగా మీరు మనుష్య కుమారుని పైకెత్తినప్పుడు నేనే ఆయననని గ్రహింతురు. ఇక్కడ విబేధం అంటే స్వయంగా క్రైస్తవ వర్గాల్లో ఉన్న విభేదాలని మరి కొంతమంది తలపోసారు ఎందుకంటే క్రైస్తవుల్లోని నస్తూరియా వర్గం ఈసా (అలై) శారీరకంగానయితే శిలువపైకెక్కారు గాని, దైవికంగా కాదు అని అంటుంది. అయితే ఈ హత్య శారీరకంగాను, దైవికంగానూ కూడా పరిపూర్తి అయిందని మల్కానియా వర్గం నమ్ముతుంది. (ఫత్‌హుల్ ఖదీర్) మొత్తం మీద వారు అనుమానానికి సంశయానికి లోనై ఉన్నారు అని మాత్రం అల్లాహ్ యొక్క ఆ ఆజ్ఞ నొక్కి చెప్తుంది. అల్లాహ్ ఈసా (అలై) ను సజీవంగా ఆకాశానికి ఎత్తుకున్నాడనటానికి ఈ వచనములో తెలియజేయబడింది. సహి బుఖారి, సహి ముస్లిం గ్రంథాల్లోనూ ఈ సంఘటన నమోదై ఉంది. ఈ హదీసులలో ఆకాశం పైకి ఎత్తుకోబడటంతో పాటు ప్రళయ దినానికి సమీపంలో ఆయన భుమిపైకి దిగి రావటానికి సంబంధించిన అనేక విషయాలు ప్రస్తావనలోకి వచ్చాయి. తఫ్‌సీర్ ఇబ్నెకసీర్‌లో ఈ వచనములను గురించి వచ్చిన వ్యాఖ్యానము ఇలా చెప్పబడింది. ఈసా (అలై) వారి కాలంలో బైతుల్ ముఖద్దస్ ప్రాంతాన్ని దమష్ఖ్ నందుగల రాజుల ఆధీనంలో ఉండేది. వీరు నక్షత్రాలను పూజించేవారు. ఈ వంశం వారిని యూనాన్‌లుగా పిలిచేవారు. కొందరు దుష్ట యూదులు రాజువద్దకు వెళ్ళి మర్యమ్ పుత్రుడైన ఈసా (అలై) మా ప్రాంతంలో కల్లోలాన్ని సృష్టిస్తున్నాడు. జనులలో తిరుగుబాటు ధోరణిని కల్గించే ప్రసంగాలు చేస్తున్నాడు. రోజుకో కొత్త కొత్త ఇబ్బందులు కలుగ జేస్తున్నాడు అని రాజుకు ఈసా (అలై) వారిపై

లేనిపోని విషయాలను నూరిపోసారు. వారి మాటలను నమ్మిన రాజు ఈసా (అలై) వారికి మరణదండన విధించాలని ఆయనను శిలువపై ఎక్కించాలని, ముళ్ళ కిరీటం తొడిగించాలని బైతుల్ ముఖద్దిస్ ప్రాంత గవర్నర్‌ను ఆదేశించాడు. ఈ ఆదేశాన్ని అందుకున్న గవర్నర్ కొంతమంది యూదులను వెంట బెట్టుకుని ఈసా (అలై) వారు ఉన్న ప్రాంతానికి బయలుదేరి, శుక్రవారం చేరుకున్నారు. శనివారం నాడు ఈసా (అలై) ఆయన సహచరులు (హవారిలు) ఉన్న ఇంటిని చుట్టుముట్టారు. తమ ఇంటిని కపట యూదులు చుట్టుముట్టారన్న విషయాన్ని ఈసా (అలై) వారు తెలుసుకున్నారు. ఆ సమయంలో ఆయనతో 12 లేక 17 మంది సహచరులు ఆయనతోపాటు ఉన్నారని చెప్పబడింది. ఈసా (అలై) వారు తన సహచరులతో ఇలా అన్నారు. నా కోసం నా రూపాన్ని ధరించేవారు మీలో ఎవరన్నా ఉన్నారా? నా స్థానంలో ప్రాణ త్యాగం చేసే వారు ఎవరు అని అడిగారు. ఈ పనికై ఎవరు ముందుకు వస్తారో వారు స్వర్గంలో నాతో పాటు ఉంటారు అన్నారు. ఇది విని ఓ యువకుడు ముందుకు వచ్చాడు. అందరూ చూస్తుండగానే ఆ యువకుని రూపం ఈసా (అలై) వారిలా మారిపోయింది. వారు ఉన్న ఇంటి పైకప్పుకు పెద్ద రంధ్రం ఏర్పడింది. ఆ రంధ్రం గుండా ఈసా (అలై) ను అల్లాహ్ ఆకాశంపైకి లేపుకున్నాడు. ఆ తరువాత ఈసా (అలై) సహచరులు ఇంటినుంచి బయటకు వచ్చారు. అక్కడే ఉన్న రాజభటులు యూదులు ఈసా (అలై) రూపంలో ఉన్న వ్యక్తిని పట్టుకుని బంధించి ముళ్ళ కిరీటాన్ని తొడిగించి శిలువపై ఎక్కించి మరణదండన విధించారు. నిజంగా ఈసా (అలై) వారినే వీరు చంపామని యూదులు సంబరపడిపోయారు. నిజాన్ని గ్రహించని క్రైస్తవులు కూడా ఈ విషయాన్ని నమ్మారు. ఈ విషయమై తఫ్సీర్ ఇబ్నెజరీర్‌లో ఇలా చెప్పబడింది. ఈసా (అలై) వారికి తనను హత్య చేయడానికి యూదులు కుట్ర పన్నుతున్నారన్న విషయాన్ని తెలుసుకొని తన సహచరులందరికి ఒక విందు ఏర్పాటు చేశారు. ఆ విందులో ఈసా (అలై) వారు స్వయంగా

వారికి భోజనాన్ని వడ్డించారు. వారు భోజనం ముగించిన తరువాత వారి చేతులను ఆయనే కడిగి గుడ్డతో తుడిచారు. ఈసా (అలై) వారు ఇలా చేయటం సహచరులకు చాలా ఇబ్బంది కలిగింది. వారు ఈసా (అలై) మీరు ఈ విధంగా చేయటం మాకు చాలా ఇబ్బంది కల్గించింది. మీరు గొప్పవారు, దేవుని ప్రవక్త. మీరు మాకు ఇలా చేయడం ఏమిటి అన్నారు. దానికి ఈసా (అలై) పెద్దవాళ్ళు (గొప్పవాళ్ళు) చిన్న వాళ్ళను ఆదరించాలి. ఇలా చేయడం నా సాంప్రదాయం. మీరు కూడా మీ కన్నా చిన్నవారితో ఇలాగే వ్యవహరించండి అన్నారు. ఈరోజు రాత్రంతా జాగారం చేసి నా కోసం దు"ఆ" చేయండి. ఏకాగ్రతతో చేయండి అన్నారు. అందరూ దు"ఆ" చేయటం కోసం ఉపక్రమించారు. వారు ఏకాగ్రతలోకి చేరుకోగానే వారికి నిద్ర ముంచుకు రాసాగింది. అందరూ దు"ఆ"లో కునుకుపాట్లు పడసాగారు. ఇది గమనించిన ఈసా (అలై) ఒక్క రాత్రి జాగారం చేయలేకపోతున్నారా? నా కోసం ఈమాత్రం చేయలేరా? ఓ ప్రవక్తా ఈరోజు సాధ్యం కావటం లేదు. ఈసా (అలై) వారు ఇలా మీలో ఒకడు కొంత పైకానికి నన్ను అమ్మేస్తాడు అని చెప్పారు. మీలో నాకు బదులుగా ఉరికంబం ఎక్కేవారు ఎవరన్నా ఉన్నారా అని అడిగారు. వారిలో ఒక యువకుడు ముందుకు వచ్చాడు. ఈసా (అలై) వారు ఈవిధంగా మూడుసార్లు అడిగారు. మూడుసార్లు ఆ యువకుడే ముందుకు వచ్చాడు. ఈవిధంగా ఈసా (అలై) నకు బదులుగా ఆ యువకుడ్ని హత్య చేశారు. ఈసా (అలై) వారిని అప్పగించటం కోసం యూదుల వద్ద 30 బంగారు నాణాలు తీసుకున్న వ్యక్తి కూడా పశ్చాతాపంతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈసా (అలై)ను ప్రళయ గడియ సమీపములో దజ్జాలు అనే దుష్టుడ్ని చంపటానికి యూజూజ్ మాజూజ్ సంతతి నుండి అమాయక ప్రజలను రక్షించుటకు భూమిపైకి మరల పంపబడతారు. హజ్రత్ మెహది (అలై) వారు మస్జిద్ బైతుల్ ముఖద్దస్‌లో ఫజర్ నమాజు చదవించుటకు ఉపక్రమించుటకు ముందు దైవదూతల సహాయంతో భూమిపై దిగుతారు.

ఒక ముహమ్మద్ ప్రవక్త అనుచరునిగా ఇస్లాం ప్రచారం చేస్తారు.

ఈసా (అలై) దజ్జాలును వెంటాడి సంహరిస్తారు మరియు యాజుజ్ మాజూజ్ సంతతిని అంతం చేస్తారు. తన బోధనలను వక్రీకరించి తనను దేవునిగా ఆరాధించినవారికి తగిన గుణపాఠం చెబుతారు. ఇహలోకంలో శాంతిని స్థాపిస్తారు. ఈసా (అలై) ఇస్లాం ధర్మానుసారం జీవితాన్ని గడుపుతారు. ఈసా (అలై) వారు జనుల మధ్య ఉన్నంతవరకు జనులందరూ నీతి, నిజాయితీగా ఇస్లాం ధర్మంపై ఉంటారు. వారి తదనంతరం మరలా మార్గ భ్రష్టత్వానికి పాల్పడతారు. ఇలాంటి సమయంలోనే ప్రళయం వస్తుంది.

***(ఓ ముహమ్మద్ ప్రవక్తా!) వారికి స్పష్టంగా చెప్పు : "ఓ గ్రంథ వహులారా! మాలోనూ, మీలోనూ సమానంగా ఉన్న ఒక విషయం వైపుకు రండి. అదేమంటే మనం అల్లాహ్‌ను తప్ప వేరెవరినీ ఆరాధించ కూడదు. ఆయనకు భాగస్వాములుగా ఎవరినీ కల్పించరాదు. అల్లాహ్‌ను వదలి మనలో ఎవరూ ఇంకొకరిని ప్రభువులుగా చేసుకోరాదు. ఈ ప్రతిపాదన పట్ల గనక వారు విముఖత చూపితే, "మేము మాత్రం ముస్లిములము (విధేయులము) అన్న విషయానికి మీరు సాక్షులుగా ఉండండి" అని వారికి చెప్పేయండి.***

**(ఖుర్ఆన్ 3 సూర అలి ఇమ్రాన్:64వ వాక్యం)**

**వారితో చెప్పు : "ఏమిటి, మాకూ ప్రభువు, మీకూ ప్రభువు అయిన అల్లాహ్ విషయంలో మీరు మాతో వాదులాడుతారా? మా ఆచరణలు మాకు, మీ ఆచరణలు మీకు. మేము ఆయనకే అంకితం అయ్యాము.** **(ఖుర్ఆన్ 2వ సూర బఖర 139వ వాక్యం)**

**వ్యాఖ్యానం :** ఈ వచనములో క్రైస్తవులనుద్దేశించి ఇలా చెప్పబడింది. మాలోను మీలోనూ సమానంగా ఉన్న విషయం వైపుకు రండి అని చెప్పబడిన దాని వివరణ ఏమిటంటే ఏ విగ్రహాన్ని గానీ, శిలువనుగానీ, అగ్నిని గానీ మరే యితర వస్తువులను గానీ నీటియందు గాని, భూమియందుగాని దేవునికి భాగస్వాములుగా నిలబెట్టకూడదు. ఒక్కడైన

సృష్టికర్త అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించాలి. ప్రవక్తలంతా యిచ్చిన సందేశం కూడా ఇదే సనాతన ధర్మం (ఇస్లాం) ఈసా (ఏసు) ఇచ్చిన సందేశం కూడా ఇదే అయినా యూదులు, క్రైస్తవులు, ఈసా (అలై) ఉజైర్‌ను దేవుని కుమారులుగా భావించి ఆరాధిస్తున్నారు. ఇదంతా వారి గ్రుడ్డి నమ్మకానికి నిదర్శనం. అదిగాక వీరు తమ మతాధికారులకు ధర్మ సమ్మతమైనదాన్ని అధర్మంగా, అధర్మమమైన దానిని ధర్మ సమ్మతమైనదిగా మార్చి కట్టబెట్టారు. దివ్య ఖుర్‌ఆన్‌లోని ఈ ఆదేశానుసారం మహాప్రవక్త (స) రోమ్ చక్రవర్తియగు హెరిక్లియస్‌కు ఒక లేఖ రాశారు. ఆ లేఖలో ఆయన (స) ఈ వచనము ఆధారంగా ఇస్లాంను స్వీకరించమని కోరారు. ఒకవేళ నీవు ఇస్లాంను స్వీకరిస్తే నీకు రెట్టింపు పుణ్యఫలం లభిస్తుంది. లేకపోతే నీ పాలితుల (ప్రజల) పాప భారమంతా నీమీద పడుతుందని హెచ్చరించారు. హదీసు వాక్యాలు ఇలా ఉన్నాయి. ఇస్లాంయందు నిన్ను నువ్వు సమర్పించుకో, శాంతిగా ఉంటావు. ఇస్లాం స్వీకరించు అల్లాహ్ నీకు రెట్టింపు పుణ్యఫలం ఇస్తాడు. ఒకవేళ నీవు గనుక ఇస్లాం స్వీకారం పట్ల విముఖత చూపావంటే నీ పరిపాలనలో ఉన్న జనుల పాపం కూడా నీమీదే పడుతుంది. (ఎందుకంటే నీ పాలితులు ఇస్లాం స్వీకరించక పోవటానికి నువ్వే కారకుడయ్యావు కాబట్టి) **(బుఖారి 1 హదీస్ 8 పేజి 162-165)**

ఈ వచనములో మూడు ముఖ్యాంశాలు గమనించదగినవి. 1. కేవలం ఒక్కడైన అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించాలి (ఇదే సనాతన ధర్మం (ఇస్లాం)). 2. ఆయనకు భాగస్వాములుగా వేరెవరిని నిలబెట్టరాదు. అంటే షిర్క్ (బహు దైవారాధన)కు ఒడిగట్టరాదు. 3. ప్రపంచములో ఏ వ్యక్తికీ, ఏ శక్తినీ ధర్మ వ్యవహారాలలో(రూప కల్పనలో) అధికారం కట్టబెట్టరాదు. ఇలా ఎవరికైనా అధికారాన్ని గనుక కట్టబెడితే, వారిని దైవాలుగా, ప్రభువులుగా శిరసావహించినట్లే అవుతుంది. పై మూడు అంశాల ఆధారంగానైనా ముస్లింలతో ఏకం కమ్మని గ్రంథ ప్రజలకు పిలవటం జరిగింది. **అదే క్రైస్తవులకు అల్లాహ్‌వైపు ఆహ్వానము.**

2:139 వచనములో చెప్పబడిన విషయం యొక్క భావం ఏమిటంటే ఒక్కడైన సృష్టికర్తను ఆరాధించేవారము. ఆయన కోసమే మేము మా దాస్యాన్ని ప్రత్యేకించుకున్నాము. ఆయన చేయమన్నవాటినే చేయుచున్నాము. చేయరాదన్నవాటి జోలికి పోకుండా ఉంటున్నాము. మీరు అందుకోసం మాతో తగవులాటకు దిగుతున్నారా? వాస్తవానికి ఆయన మాకూ ప్రభువే మీకూ ప్రభువే. మేము మా ప్రభువు విషయంలో ఏం చేస్తున్నామో మీరూ అదే చేయాలి. మీరు గనుక అలా చేయకపోతే దాని పర్యవసానం మీరు అనుభవిస్తారు. అన్నదే దాని సారాంశం.

**మేము ఎవరికి గ్రంథం వొసగామో వారు తమ కన్న కొడుకులను గుర్తుపట్టినట్లే అతన్ని (అనగా ముహమ్మద్ (స) ను గుర్తుపడతారు. వారిలోని ఒక సమూహం సత్యాన్ని గుర్తించి కూడా దాన్ని కప్పి పుచ్చుతుంది.**

**(ఖుర్ఆన్ 2వ సూర బఖర:146వ వాక్యం)**

**కనుక నీ వద్దకు ఈ జ్ఞానం వచ్చిన తరువాత కూడా నీతో ఎవరయినా ఈ విషయంలో వాదనకు దిగితే వారితో స్పష్టంగా ఇలా చెప్పేయి. 'రండి! మీరూ మేము కలసి మన కుమారులను, మన స్త్రీలను పిలుద్దాం. స్వయంగా మనం కూడా వద్దాం. ఆ తర్వాత అబద్దాలు చెప్పేవారిపై అల్లాహ్ శాపం పడుగాక అని దీనాతిదీనంగా ప్రార్థిద్దాము.'**

**(ఖుర్ఆన్ 3వ సూర అలి ఇమ్రాన్ :61వ వాక్యం)**

**వ్యాఖ్యానం :** క్రైస్తవులు, యూదులు ముహమ్మద్ (సల్లం) వారిని తమ కన్న బిడ్డలను గుర్తుపట్టినంత సులభంగా గుర్తు పట్టగలుగుతారు. కాని వారి విద్వాంసులు ఈ విషయాన్ని తెలిసికూడా దాచిపెట్టి అమాయక ప్రజలను మభ్య పెడుతున్నారు అనే విషయాన్ని ఈ వచనములో తెలియజేయబడింది. ఎందుకంటే ప్రవక్త మహమ్మద్ (స) వారి గూర్చి

గ్రంథాలలో రాబోయే ప్రవక్త అహ్మద్, ఆ ప్రవక్త ఆదరణ కర్త (పారా క్లీటాస్), సత్య స్వరూపి. ఆయన జన్మించే స్థలం ఆయన గుణగణాలు తెలిపియున్నవి. అదేవిధంగా 3:61 వచనము అవతరణకు గల కారణము ఏమిటంటే హిజ్రీ 9వ సంవత్సరములో నజ్రాన్ ప్రాంతం నుంచి ఒక క్రైస్తవ బృందం మహాప్రవక్త ముహమ్మద్ (స) వద్దకు వచ్చారు. దైవ ప్రవక్త ఈసా (అలై) విషయంలో తమ విశ్వాసాన్ని వెలిబుచ్చారు. ఈసా (ఏసుక్రీస్తు) దేవుని కుమారుడని వాదించసాగారు. మహాప్రవక్త ముహమ్మద్ (సల్లం) ఎన్ని విధాలుగా వివరించినా వారు సత్యాన్ని స్వీకరించటానికి సిద్ధం కాలేదు. ఆ సమయంలోనే ఈ వచనము అవతరించింది. దీన్ని ఆధారంగా మహా ప్రవక్త (స) క్రైస్తవ బృందాన్ని ముబాహలా (అంటే రెండు వర్గాల వారు కూడా తాము చెప్పేదే సత్యమని వాదిస్తున్నప్పుడు అసత్యం పలికేవారిపై దేవుని శాపం పడుగాక! అని ఒకరినొకరు శపించటాన్ని ముబాహలా అంటారు) కొరకు ఆహ్వానించారు. ఇందుకోసం ముహమ్మద్(స) అలీ (రజి) ఫాతిమా (రజి) హసన్ మరియు హుసైన్‌లను కూడా పిలుచుకున్నారు. మీరు కూడా మీ ఆలుబిడ్డలను పిలుచుకోండి. మనం ఉభయులం కలిసి మనలోని అసత్యవాదులపై దేవుని శాపం పడమని శపిద్దాం అని సవాలు విసిరారు. ఈ సవాలుపై క్రైస్తవులు పరస్పరం సంప్రదించుకున్న మీదట 'ముబాహలా' ను ఎదుర్కొనలేక వారు ఇలా అన్నారు "తమరు మానుండి ఏం కోరుకున్నా తీర్చడానికి సిద్ధమేగాని ముబాహలా మాత్రం వద్దన్నారు. అప్పుడు వారిపై జిజ్‌యా (ట్యాక్స్) ను విధించారు.

*నిశ్చయంగా ఇదే సత్య బద్ధమైన వృత్తాంతం. అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేడు. నిస్సందేహంగా అల్లాహ్‌యే సర్వాధిక్యుడు, వివేకవంతుడు*

**(ఖుర్‌ఆన్ 3వ సూర అలి ఇమ్రాన్ 62వ వాక్యం)**

ఇబ్రాహీము (అబ్రహాము) యూదుడు కాదు, క్రైస్తవుడు కాదు. ఆయన ఒకే దేవునివైపు అభిముఖుడైన ముస్లిం, ఆయన ముష్రిక్కుల లలోనివాడు ఎంతమాత్రం కాదు. **(ఖుర్ఆన్ 3వ సూర అలి ఇమ్రాన్ 67వ వాక్యం)**

ఎవరైనా ఇస్లాంను కాకుండా మరో ధర్మాన్ని అన్వేషిస్తే అతని ధర్మం స్వీకరించబడదు. అలాంటి వ్యక్తి పరలోకంలో నష్టపోయిన వారిలో చేరిపోతాడు. **(ఖుర్ఆన్ 3వ సూర అలి ఇమ్రాన్ 85వ వాక్యం)**

ఈరోజు మీకొరకు మీ ధర్మాన్ని పరిపూర్ణం గావించాను. మీపై నా అనుగ్రహాన్ని పూర్తి చేశాను, ఇంకా ఇస్లాంను మీ ధర్మంగా సమ్మతించి, ఆమోదించాను. **(ఖుర్ఆన్ 5వ సూర మాయిదా 3వ వాక్యం)**

**వ్యాఖ్యానం :** విశ్వాసుల తండ్రియైన (అబ్రహాము) ఇబ్రాహీమ్ (అలై) యూదుడు కాదు, క్రైస్తవుడు కాడు. మరి వీరికి ఎవరు యూదులుగా, క్రైస్తవులుగా మారమని చెప్పారో తెలియడం లేదు. ఎందుకంటే సర్వ ప్రవక్తలు కూడా ఏకదైవోపాసకులే. ఇస్లాంను మాత్రమే అనుసరించేవారు, ముస్లింలే. అనగా అల్లాహ్ యొక్క దాసులు. బహుదైవారాధకులు అనగా (ముష్రిక్కులు) మాత్రం కాదు. మరి వారు అనుసరించిన ఇస్లాం మార్గాన్ని వదలి మరే మార్గం అనుసరించిన అది దైవ దృష్టిలో ఆమోదయోగ్యమైనది కాదు. అలాంటి వ్యక్తి నరకవాసి. సర్వప్రవక్తల పరంపరను ఆచరిస్తూ వస్తున్న ధర్మం ఇస్లాం. అది ప్రవక్త ముహమ్మద్ (స) గారిపై సంపూర్ణం చేసి ఆమోదించబడింది. ఎప్పుడైతే (5:3) వ వాక్యం అవతరించిందో ఆనాటి యూదులు, క్రైస్తవులు అనబడే మహా పండితులు చాలా బాధపడ్డారు. ఈ క్రింది ఉల్లేఖనాన్ని బట్టి తెలుస్తుంది.

యూదులు ఉమర్ (రజి)తో తమరు ఖుర్ఆన్ గ్రంథంలోని ఈ వాక్యము మాపై గాని అవతరించి ఉంటే ఈ వాక్యము అవతణ దినం

నాడు మేము పండుగ జరుపుకొనేవాళ్ళము అని అన్నారు. పలుకగా ఉమర్ (రజి) అది ఏ వాక్యం అని ప్రశ్నించారు. దానికి వారు ఈరోజు మీకొరకు మీ ధర్మాన్ని పరిపూర్ణం గావించాను.... (5:3) అన్న వాక్యమని బదులిచ్చారు ఉమర్ (రజి) గారు జవాబుగా మాకు బాగా తెలుసు ఈ వాక్యం అవతరించింది ఎక్కడ, ఏరోజు అన్నది ప్రవక్త (స) పై ఈ వాక్యం అవతరించినపుడు ఆరాఫాత్ మైదానంలో జుమా రోజు నిలబడి ఉన్నారు.

**(బుఖారి 1 హదీసు 45 పేజి 224 & బుఖారి 6 హదీసు 4606 పేజి 162)**

**రబ్బనా - తఖబ్బల్ - మిన్నా - ఇన్నక - అన్ - తల్‌సమీఉల్ - అలీమ్**
(2:127)

'ఓ మా ప్రభూ!' మా సేవను స్వీకరించు నీవు మాత్రమే సర్వం వినేవాడవు. సర్వం తెలిసినవాడవు.

అల్లాహ్ మనందరికి సన్మార్గము చూపుగాక సృష్టికర్త అయిన అల్లాహ్‌తో ఇతరులను సాటి కల్పించకుండా ఉండేలా రక్షించాలని అల్లాహ్ కు దు"ఆ" చేయుచున్నాము.

**షుకుర్ అల్‌హమ్‌దుల్లిల్లాహ్**

**ఇతర వివరములకు సంప్రదించండి :**

**జమియతే షుబ్బాన్ అహలే హదీస్**

డో.నెం. 24-69-14, అబుసరంగ్ మంజిల్ (కోట వీధి)
విశాఖపట్నం - 530 001
సెల్ : **9849325291, 9848067793**

మొదటి ముద్రణ : **2010** కాపీలు : **2000** వెల : **₹ 15/-**